f /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
శనివారం
24-06-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 169
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

ఆషాఢ మాసం, శనివారం, తిథి : షష్టి రా.10.17 వరకు, నక్షత్రం: మఖ, ఉ : 07.18 వరకు, వర్జ్యం: సా.04.16-06.03 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.31-01.36 వరకు, రాహుకాలం: ఉ.09.02-10.40 వరకు

## ఆదుకోండి ప్లీజ్!



యుద్ధానికి సై అంటారు..
మమ్మల్ని పట్టించుకోరు..

ప్రపంచ రుణదాతల
దగ్గర డబ్బులు
ఉంటాయి.. కానీ
సంక్షోభంలో చిక్కుకున్న
పాకిస్థాన్‌కు ఇవ్వడానికి
మాత్రం ఉండవు

పాక్ ప్రధాని

2



నెల రోజుల పాటు
జగనన్న సురక్ష

# పారదర్శకంగా పౌరసేవలు

పేదవాడికి
మంచి
చేయడమే
ప్రభుత్వ
లక్ష్యం

రాష్ట్ర వ్యాప్తంగా 15,004 గ్రామ, వార్డు సచివాలయాలను సందర్శించాలి
ప్రతి ఇంటి తలుపు తట్టి అర్హులందరికీ పథకాలు, సేవలు అందించాలి
ఎలాంటి సర్వీస్ చార్జీలు లేకుండా ప్రభుత్వ సేవలు అందుతాయి
26 జిల్లాలకు 26 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమించాం
ప్రతి గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో క్యాంపు.. క్యాంపు ద్వారా సమస్యల పరిష్కారం
జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం జగన్
కలెక్టరేట్ల నుంచి పాల్గొన్న అధికారులు, నేతలు

వివరాలు.. 2లో

నోరు తెరిచి అడగలేక అర్హత ఉండి కూడా పొరపాటున ఎవరైనా, ఎక్కడైనా ప్రభుత్వ పథకాలు, సేవలకు నోచుకోకుండా ఉంటే ఆ అర్హుల తలుపుతట్టి మరీ మంచిచేసే కార్యక్రమమే జగనన్న సురక్ష''.. ప్రభుత్వ ఉద్యోగులు, వలంటీర్లు, ప్రజా ప్రతినిధులు, గృహ సారథులు, జగనన్న ప్రభుత్వాన్ని అభిమానించే ఉత్సాహవంతులందరూ నేరుగా రాష్ట్రంలోని 1.60 కోట్ల కుటుంబాల తలుపులు తట్టి వారికి ప్రభుత్వం నుంచి అందే ప్రతి పథకం, సేవలు లబ్ధిదారుల చెంతకు తీసుకెళ్లడమే జగనన్న సురక్ష కార్యక్రమ ఉద్దేశమన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పథకాలు, సేవలు 99 శాతం మందికి అందుతున్నాయని, మిగిలిన 1 శాతం మంచి పేదలు కూడా అలా మిగిలిపోకూడదని, వారికీ మంచి చేయాలనే తపన, తాపత్రయంతో..

- సీఎం జగన్





## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

కాంగ్రెస్ పేదల పక్షాన నిలబడింది
కర్నాటక ఫలితాలే ఇందుకు నిదర్శనం
వచ్చే ఎన్నికల్లో బిజెపిని మట్టి కరిపిస్తాం
తెలంగాణలోనూ అధికారం మాదే
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ కీలక వ్యాఖ్యలు
ముగిసిన విపక్ష పార్టీల భేటీ..
తదుపరి సిమ్లాలో సమావేశం

వివరాలు.. 2లో

## ప్రజలంతా కలిసికట్టుగా పని చేయాలి



బీహార్‌లో విజయం సాధిస్తే
కాంగ్రెస్‌లో పునరుత్తేజం
పట్నా కాంగ్రెస్ సభలో
ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే

2



## అదే మా ధ్యేయం..

ప్రతిపక్షాల భేటీ తర్వాత
మమత బెనర్జీ
సంచలన వ్యాఖ్యలు..
విపక్షాల భేటీ అనంతరం
లాలూ ప్రసాద్ వ్యాఖ్యలు
వచ్చే ఎన్నికల్లో కలిసికట్టుగా
పోరాడుతాం: మమత

2

## అమ్మ ఒడి తరహాలో తల్లికి వందనం



ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే
అందరికీ ఉచితంగా చదువు
ఏడాదికి మూడు వంట గ్యాస్
సిలిండర్లు ఉచితం
కర్ణాటక తరహాలో మహిళలందరికీ
ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
మహానాడులో టీడీపీ అధినేత
చంద్రబాబు ప్రకటన
కుప్పకూలిన టీడీపీ వేదిక
చినరాజప్ప, చింతమనేనికి గాయాలు

వివరాలు.. 2లో

## టీటీడీలో అవినీతి చేయాలంటే భయపడాల్సిందే



తిరుమలలో దళారీ వ్యవస్థను అరికట్టాం
శ్రీవాణి ట్రస్ట్‌కు విరాళాలు రూ.861 కోట్లు
శ్రీవాణి ట్రస్టు ద్వారా
8.24 లక్షల మందికి శ్రీవారి దర్శనం
వివిధ బ్యాంకుల్లో 602.60 కోట్లు డిపాజిట్లు
శ్వేతపత్రం విడుదల చేసిన
టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి

2

### బాలుడిపై చిరుత దాడి..



చిరుత దాడిలో గాయపపడ్డ బాలుడు క్షేమం
ఆసుపత్రిలో ఆరోగ్యం గురించి ఆరా తీసి.. చిన్నారి కౌశిక్‌ను
పరామర్శించిన టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి
ప్రమాద స్థలిని పరిశీలించిన ఇవో.. చర్యలకు ఆదేశం



## మాజీ సీఎంను కలిసిన డీకేఎస్..

అభివృద్ధి గురించి చర్చించేందుకు
కొందరు సీనియర్ నేతల ఇళ్లకు
కూడా వెళ్లాలని
నిర్ణయించుకున్న డీకేఎస్

2

### మంచిమాట

పుస్తకాలను
నమ్మితే పాఠాలు
నేర్పుతాయి..
మనుషులను నమ్మితే
గుణపాఠాలు
నేర్పుతారు.

శుభోదయం



## పవన్ కళ్యాణ్ వల్లే కాపుల్లో చిచ్చు

వెంటనే ముద్రగడకు క్షమాపణలు చెప్పాలి
జనసేనానికి పోసాని కృష్ణమురళి డిమాండ్
నాపై పోటీ చేసి గెలవాలని ముద్రగడ సవాల్

**విజయవాడ, జూన్ 23 (మనం న్యూస్):** జనసేన అధినేత పవన్ కళ్యాణ్, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మ నాభం మధ్య మొదలైన వివాదం మరింత ముదురుతోంది. వారాహి విజయయాత్రలో భాగంగా కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి, కాపు నేతలపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికే ముద్రగడ పద్మనాభం ఘాటుగా స్పందించగా.. తాజాగా పోసాని కృష్ణమురళి కూడా జనసేనానిపై విరుచుకు పడ్డారు. పవన్‌కళ్యాణ్ వెంటనే ముద్రగడకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్

..మిగతా 2లో

## జగనన్న సురక్షతో ప్రతి ఒక్కరికి లబ్ధి

ప్రతి లబ్ధిదారులకు న్యాయం చేయాలన్నదే లక్ష్యం
సమస్యల పరిష్కారం కోసమే జగనన్న సురక్ష
ఇంటింటికీ వెళ్లి 11 రకాల
ధృవపత్రాలను అందిస్తాం
సమస్యలను జల్లెడ పట్టి గుర్తించి.. పరిష్కరిస్తాం
మీడియాతో మంత్రి ఆదిమూలపు సురేశ్, బూడి



**అమరావతి, జూన్ 23 (మనం న్యూస్):** ప్రజల సమస్యల పరిష్కారం కోసం జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టామని, 11 రకాల ధృవపత్రాలను ఇంటింటికీ వెళ్లి అందిస్తామని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మంత్రి తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ 99.5 శాతం సంక్షేమ ఫలాలు అందించారని, నూటికి నూరు శాతం లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించాలన్నదే జగన్ ఉద్దేశమన్నారు. ప్రజలను జ్లలెడ పట్టి వారి సమస్యలను గుర్తించి సిబ్బంది పరిష్కరిస్తారన్నారు. కార్యక్రమం పర్యవేక్షణకు 26 జిల్లాలకు స్పెషల్ ఆఫీసర్లను

..మిగతా 2లో



## నెల్లూరు వైసీపీలో వర్గపోరు..

రూప్‌కుమార్‌కు మాజీ ఎమ్మెల్యే అనిల్ కౌంటర్

**నెల్లూరు, జూన్ 23 (మనం న్యూస్):** నెల్లూరు నగరంలో వైకాపా నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. శుక్రవారం నగరంలో ఏర్పాటు చేసిన ఓ సభలో నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... ఇటీవల డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ చేసిన బహిరంగ విమర్శలపై తీవ్రంగా స్పందించారు. నుడా ఛైర్మన్ ముక్కాల ద్వారకానాథ్‌ను ఉద్దేశించి

..మిగతా 2లో

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

పట్నా, జూన్ 23 : కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఎలాంటి ఘోర పరాభవం ఎదురైందో మీరు చూశారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ పేర్కొన్నారు. తాము పేదల పక్షాన నిలిచినందునే విజయం వరించిందని అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలోని బీజేపీని దీటుగా నిలువరించేందుకు బిహార్ సీఎం నితీష్ కుమార్ చొరవతో శుక్రవా రం జరగుతున్న విపక్ష భేటీకి ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ సామాన్యుడి వెన్నంట నిలిస్తే బీజేపీ మాత్రం కేవలం ఇద్దరు ముగ్గురు అత్యంత సంపన్న లు, బడా పారిశ్రామికవేత్తలకే మేలు చేస్తోందని మండిపడ్డారు. త్వరలో ఎన్నికలు జరగనున్న మధ్యప్రదేశ్, రాజస్దాన్, చత్తీస్‌ఘఢ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని, బీజేపీ తమ దరిదాపుల్లోకి రాదని రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికలలో ప్రతిపక్షాలన్నీ సమైక్యంగా బిజెపిని ఓడించను న్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవా రం పాట్నాలో జరుగుతున్న ప్రతిపక్షాల ఐక్య సమావేశంలో రాహుల్ ప్రసంగిస్తూ భారత్‌ను ముక్కలు చేసి, విద్వేషాన్ని, హింసను వ్యాప్తి చేసి దేశాన్ని పాలించాలని బిజెపి ప్రయత్నిస్తోందని, దేశంలో సిద్ధాం తాల మధ్య యుద్ధం జరుగుతోందని అన్నారు. ఒక పక్క కాంగ్రెస్ పార్టీ భారత్ జోడో సిద్ధాంతంతో ముందుకు సాగుతుంటే బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ వంటి శక్తులు భారత్ థోడో సిద్ధాంతాన్ని పాటిస్తున్నా యని ఆయన ఆరోపించారు. ఈ సమావేశానికి రాహుల్ గాంధీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, శివసేన నేతలు (యూబీటీ) ఆదిత్య ఠాక్రే, సంజ య్ రౌత్ సహా పలువురు విపక్ష నేతలు హాజరయ్యారు. విపక్షాల సమా వేశంలో కాంగ్రెస్, టీఎంసీ, ఆప్, ఎన్సీపీ, శివసేన, డీఎంకే, జేఎం ఎం, ఎస్పీ, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ, సీపీఐ, సీపీఎం, జేడీ యూ, ఆర్జేడీ నేతలు పాల్గొంటున్నారు. అయితే ఈ సమావేశానికి బిఆర్ ఎస్‌కు ఆహ్వానించక పోవడం విశేషం. ఇకపోతే వచ్చే లోక్‌సభ ఎన్నికలలో బిజెపికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలన్నిటినీ సమైక్యం చేసేం దుకు చేపట్టిన చర్యలలో భాగంగా శుక్రవారం ఉదయం పాట్నాలో బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఐక్యతా సమావేశంసాయంత్రానికి ముగిసింది. తదుపరి సమావేశం సిమ్లాలో నిర్వహించాలని నేటి సమావేశంలో నిర్ణయించినట్లు తెలు స్తోంది. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ అధ్యక్షతన నేటి సమావేశం జరిగింది.

## ఆదుకోండి ప్లీజ్!

కరాచి, జూన్ 23 : పాకిస్థాన్లో నగదు నిల్వలు అడుగంటిపోయా యి. ఐఎమ్‌ఎఫ్ నుంచి రావాల్సిన నగదు అందకపోవడంతో ఆ దేశం పరిస్థితి అధ్వానంగా తయారైంది. దీనిపై తాజాగా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్యారిస్ వేదికగా స్పందించారు. యుద్ధాల కు ఇవ్వడానికి ప్రపంచ రుణదాతల దగ్గర డబ్బులు ఉంటాయి.. కానీ సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్థాన్‌కు ఇవ్వడానికి మాత్రం ఉండవు' అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్యారిస్లో రెండు రోజులపాటు జరుగుతున్న గ్లోబల్ ఫైనాన్సింగ్ ప్యాక్ట్లో ఈ మేరకు ఆయన మాట్లాడారు. యుద్ధం జరుగుతున్న దేశానికి ఏమైనా ఇవ్వడానికి ముందుకు వస్తారు. ఆర్థికంగా బలంగా ఉన్న దేశాలకు కూడా కావా ల్సినవన్నీ సమకూర్చుతారు. వేల మంది ప్రాణాలను రక్షించడానికి మాత్రం నిధులను ఇవ్వడానికి వెనకంజ వేస్తారు. పాకిస్థాన్ విషయానికి వచ్చే సరిగా భిన్నంగా ప్రవర్తిస్తున్నాయి సంపన్న దేశాలు. మా దేశంలో ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది' అని షరీఫ్ ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది వరదలతో నష్టపోయిన పాక్‌ను రక్షించడానికి, ప్రజల ప్రాణాలను కాపాడటానికి వేల కోట్లు సొంత జేబు నుంచి ఖర్చు చేశామని షెహబాజ్ షరీఫ్ గుర్తు చేశారు. అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి గ్లోబల్ ఫైనాన్సింగ్ ప్యాక్ట్ చర్చలు జరుపుతుంది. ప్రధానంగా వాతావరణ విపత్తుల కారణంగా చితికిపోయిన దేశాలకు ఆర్థిక సహాయం చేయడానికి ముందుంటుంది. జూన్ చివరి నాటికి ఐఎమ్‌ఎఫ్ నుంచి పాక్కు రావాల్సిన 6.5 బిలియన్ డాలర్ల రుణ కార్యక్రమం గడువు ముగుస్తుంది. గత సంవత్సరం నవంబర్ నుంచి పెండింగ్లో ఉన్న 1.1 బిలియన్ డాలర్ల రుణాన్నైనా విడుదల చేయాలని ఐఎమ్‌ఎఫ్‌కు షరీఫ్ విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి నిలిచిపోయిన నిధులపై ప్రశ్నించగా తనను పాక్ ఆర్థిక మంత్రి చెంపపై కొట్టాడని ఓ విలేఖరి ఇటీవల ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే.

## అదే మా ధ్యేయం..

పట్నా, జూన్ 23 : ఐక్యంగా ఉన్నాం.. ఐక్యంగా పోరాడతామని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అన్నారు. పట్నాలో ప్రతిపక్షాల భేటీ అనంతరం మాట్లాడిన మమతా బెనర్జీ.. ఈ సమావేశం నుంచే కొత్త చరిత్ర ప్రారంభమవుతుందని చెప్పారు. చరిత్రను మారుస్తామని బీజేపీ చెబుతోంది.. కానీ దేశ చరిత్రను బిహార్ సమావేశం నుంచే కాపాడతామని మమత అన్నారు. జాత్యంహకార ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడటమే తమ ప్రధాన ధ్యేయమని ఆమె చెప్పారు.

## మాజీ సీఎంను కలిసిన డీకేఎస్..

బెంగళూరు, జూన్ 23 : భాజపా సీనియర్ నేత, కర్ణాటక మాజీ సీఎం బసవరాజ్ బొమ్మైతో కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ శుక్రవారం సమావేశమయ్యారు. బెంగళూరులోని ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. బ్రాండ్ బెంగళూరును నిర్మించా లనే లక్ష్యంలో భాగంగానే బొమ్మైని కలిసినట్టు ట్వీట్ చేశారు. ''మా జీ సీఎం బసవరాజ్ బొమ్మైని కలిశాను. ఆయన ఇంటికి వెళ్లి ఆతి థ్యం స్వీకరించా. గతంలో పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసిన బొమ్మై నుంచి కొన్ని సూచనలు తీసుకున్నా అని డీకేఎస్ పేర్కొన్నా రు. బెంగళూరు అభివృద్ధి గురించి చర్చించేందుకు కొందరు సీనియ ర్ నేతల ఇళ్లకు కూడా వెళ్లాలని నిర్ణయించుకున్న డీకేఎస్.. మాజీ సీఎం, భాజపా నేత బొమ్మై సమయం కోరానని.. అయితే, ఆయన బిజీగా ఉండటం వల్ల కలవలేకపోయినట్టు ఇటీవల వెల్లడించారు.

## ప్రజలంతా కలిసికట్టుగా పని చేయాలి

పట్నా, జూన్ 23 : బిహార్‌లో కాంగ్రెస్ విజయం సాధిస్తే దేశ వ్యాప్తంగా పార్టీ పునరుత్తేజానికి దోహదం చేస్తుందని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం సదకత్ ఆశ్రమ్‌లో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఖర్గే మాట్లాడారు. దేశం కోసం, దేశ ప్రజాస్వామ్య కోసం ప్రజలంతా కలిసికట్టుగా పనిచే యాలని కోరారు. రాహుల్ ప్రారంభించిన కార్యక్రమాన్ని మనం ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత మాట్లాడుతూ తాము సామాన్యుడి వెన్నంట నిలిస్తే బీజేపీ మాత్రం కేవలం ఇద్దరు ముగ్గురు అత్యంత సంపన్నులు, బడా పారిశ్రామికవేత్తలకే మేలు చేస్తోందని మండి పడ్డారు. త్వరలో ఎన్నికలు జరగనున్న మధ్యప్రదేశ్, రాజస్దాన్, చత్తీస్‌ఘఢ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధి స్తుందని, బీజేపీ తమ దరిదాపుల్లోకి రాదని రాహుల్ దీమా వ్యక్తం చేశారు.



# పారదర్శకంగా పౌరసేవలు




అమరావతి, జూన్ 23 (మనం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా 15,004 గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో నెల రోజుల పాటు నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని క్యాంపు కార్యాలయం నుంచి సీఎం వైయస్.జగన్. లాంఛనంగా ప్రారంభించారు. ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, సీఎస్ డాక్టర్ కె.ఎస్.జవహర్ రెడ్డి, డీజీపీ కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి, గృహనిర్మాణశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, వ్యవసాయ, సహకారశాఖ స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణ ద్వివేది, ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలశాఖ కార్యదర్శి హెచ్ అరుణ్ కుమార్, సీసీఎల్‌ఏ కార్యదర్శి ఏ.ఎండి ఇంతియాజ్, గృహనిర్మా ణశాఖ ఎండి జి.లక్ష్మీషా, మున్సిపల్ అడ్మినిస్టేషన్ కమిషనర్ పి.కోటేశ్వ రరావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ ఏ.సూర్యకు మారి, గ్రామ, వార్డు సచివాలయాలశాఖ అదనపు డైరెక్టర్ భావన, ఇతర ఉన్నతాధికారులు హాజరు. రాష్ట్ర వ్యాప్తంగా 15,004 గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో జులై 1వ తేదీ నుండి నెల రోజుల పాటు నిర్వహించే 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని శుక్రవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. నెల్లూరులోని కలెక్టరేట్ ఆవరణలోని తిక్కన ప్రాంగణం నుంచి 'జగనన్న సురక్ష' కార్యక్రమం ప్రారంభోత్సవ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, ఏపి బోర్డ్ ఆఫ్ కమ్యూనిటి డెవలప్మెంట్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, కలెక్టర్ యం.హరి నారాయణన్, శాసన మండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ తదిత రులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ జిల్లాలో చేపట్టనున్న జగనన్న సురక్ష కార్యక్రమం కార్యాచరణ ప్రణాళిక ఏర్పాట్లును ముఖ్యమంత్రికి వివరిస్తూ, ప్రభుత్వం జారీ చేసిన మార్గద ర్శకాల ప్రకారం జగనన్న సురక్ష కార్యక్రమానికి అన్నీ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు జరిగేలా సచివాల య పరిధిలో టీములను ఏర్పాటుచేయడంతో పాటు గ్రామ, మండల, డివిజన్ మరియు జిల్లా స్థాయిలో అధికారులకు శిక్షణా కార్యక్రమాలను 3 విడతలుగా ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్యంగా రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు పర్యవేక్షణాధికారులను నియమించినట్లు కలెక్టర్ వివ రించారు. ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలను గ్రామస్థాయి వరకు పంపించడం జరిగిందని, అలాగే ఈ కార్యక్రమంలో జారీచేయనున్న 11 రకాల సేవలకు సంబంధించిన సర్టిఫికేట్లను అందచేయుటకు అవసరమై న స్టేషనరీని, కంప్యూటర్స్‌ను సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్, ముఖ్యమం త్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డుస్థాయి నుండి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుండి వివిధ సమస్యలపై వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి పరిష్కరించినవి సంబంధిత ధరఖాస్తుదారుని ఇంటికి వెళ్ళి తెలియచేయడం జరుగుతుందని, సమస్య పరిష్కారం కాకపోతే, ఆ సమస్య ఎందుకు పరిష్కారం కాలేదో వారికి సవివరంగా తెలియచేసేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్, ముఖ్యమంత్రికి తెలియ జేశారు. జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమం పటిష్టంగా అమలుకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక మరియు ఏర్పాట్లు పట్ల ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హరి నారాయణన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. నెల్లూరు జిల్లాలో రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఈ కార్యక్రమ పర్యవేక్షణ కు పర్యవేక్షణాధికారులను నియమించినట్లుగా రాష్ట్రంలోని అన్నీ జిల్లాల్లో ఈ విధానాన్ని పాటించాలని ఈ సంధర్భంగా ముఖ్యమంత్రి, మిగిలిన జిల్లా కలెక్టర్ల ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, డిఆర్డీఏ, మెప్మా, డ్వామా, హౌసింగ్, ఐసీడీఎస్ పిడీలు సాంబశివారెడ్డి, రవీంద్ర బాబు, వెంకట్రావు, నాగరాజు, సౌజన్య, డిపిఓ సుస్మిత రెడ్డి, డిటిసి చందర్, సెట్నల్ సిఈఓ పుల్లయ్య, జిల్లా విద్యా శాఖాధికారి గంగా భవానీ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రంగవరప్రసాద్, ఆర్.ఎం ఆర్టిసి శేషయ్య, సిపిఓ సాలెం రాజు, ఐటీడీఏ పిఓ మందా రాణి, డిడి సోషల్ వెల్ఫేర్ రమేష్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీలో అవినీతి చేయాలంటే భయపడాల్సిందే

తిరుమల, జూన్ 23 (మనం న్యూస్): శ్రీవాణి ట్రస్టు ద్వారా వస్తున్న విరాళాలు, నిధుల సేకరణ కార్యక్రమాలకు సంబంధించి పారదర్శకతను పాటిస్తున్నామని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ట్రస్టును ప్రారంభించిన తరువాత దళారీ వ్యవస్థను రూపుమాపామని చెప్పారు. మొదటి ఆరు నెలల్లోనే ప్రక్షాళ ణ చేపట్టామని, ఇప్పటివరకు 70 మంది దళారులను అరెస్ట్ చేశామ ని, 214 కేసులు నమోదు చేశామన్నారు. శ్రీవాణి ట్రస్ట్ నిధులపై టీటీ డీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ.. 2019 సెప్టెంబర్ 23 నుంచి శ్రీవాణి ట్రస్ట్‌కు విరాళాలు సమర్పించిన భక్తులకు వీఐపీ బ్రేక్ దర్శనం కల్పిస్తున్నామని చెప్పారు. అప్పటి నుంచి ట్రస్ట్‌కు భక్తుల నుంచి భారీ స్పందన లభిస్తు న్నదని తెలిపారు. ఇప్పటివరకు 8.24 లక్షల మంది భక్తులు శ్రీవాణి ట్రస్టు ద్వారా శ్రీవారిని దర్శనం చేసుకున్నారని తెలిపారు. శ్రీవాణి ట్ర స్టు ద్వారా 2023, మే 31 వరకు రూ.861 కోట్ల నిధులు వచ్చాయ న్నారు. వివిధ బ్యాంకుల్లో 602.60 కోట్లు డిపాజిట్లు ఉన్నాయని చెప్పా రు. ఎస్‌బీ ఖాతా కింద రోజువారీ వచ్చే డబ్బు రూ.139 కోట్లు బ్యాం కుల్లో ఉందని, డిపాజిట్లపై వడ్డీ రూపంలో రూ.36.50 కోట్లు వచ్చాయ ని తెలిపారు. దేవాలయాల నిర్మాణం, పురాతన ఆలయాల పునర్నిర్మా ణానికి ఇప్పటిదాకా రూ.120.24 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాల్లో 127 ప్రా చీన ఆలయాల పునరుద్ధరణకు రూ.139 కోట్లు కేటాయించామన్నారు. భజన మందిరాలు, ఎస్సీ, గిరిజన ప్రాంతాల్లో 2273 ఆలయాలను నిర్మించనున్నామని, దీనికోసం రూ.227.30 కోట్ల కేటాయించినట్లు తెలిపారు. శ్రీవాణి ట్రస్టు నిధులు ఎక్కడా దుర్వినియోగం కావడం లేదని స్పష్టం చేశారు. రూ.500, రూ.300లకు భక్తులకు రసీదు ఇవ్వడమనేది అవాస్తవమని చెప్పారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా టిక్కెట్లను కొనుగోలు చేసిన ప్రతీ ఒక్క భక్తుడికి రసీదులు ఇస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 8 లక్షల మందికిపైగా భక్తులు శ్రీవాణి ట్రస్టు ద్వారా స్వామి వారిని దర్శించుకోగా.. ఎవరు టీటీడీపై ఆరోపణలు చెయ్యలే దన్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా దర్శనానికి వెళితే రసీదులు ఇవ్వలేదం టూ మాజీ మంత్రి బండారు సత్యనారాయణ టీటీడీపై ఆరోపణలు చేశారన్నారు. ఆయన ఎప్పుడు దర్శనానికి వచ్చారో చెబితే పరిశీలించి రసీదులు ఇస్తామన్నారు. ఆధారాలు లేకుండా రాజకీయ పరంగా నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదని తెలిపారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా ఆరోపణలు చేస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బాలుడిపై చిరుత దాడి..

తిరుమల, జూన్ 23 (మనం న్యూస్): తిరుమల శ్రీవారి అను గ్రహం వల్లే అలిపిరి నడక మార్గంలో చిరుత దాడి నుండి బాలుడు కౌశిక్ క్షేమంగా బయట పడ్డాడని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. తిరుపతి శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఐసియు లో చికిత్స పొందుతున్న బాలుడిని శుక్రవారం చైర్మన్ పరామర్శిం చారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ, కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన భక్తులు గురువారం రాత్రి అలిపిరి నడక మా ర్గంలో శ్రీవారి దర్శనార్థం నడిచి వెళ్తుండగా చిరుత 3 సంవత్సరాల కౌశిక్‌ను గాయపరిచి తీసుకువెళ్లిందన్నారు. సాక్షాత్తు శ్రీ వేంకటేశ్వర స్వామివారు బాలుడి ప్రాణాలు కాపాడారని చెప్పారు. బాలుడికి ఎలాంటి ప్రమాదం లేదని, క్షేమంగా ఉన్నాడని మరింత మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా శ్రీవారి మెట్టు, అలిపిరి నడక మార్గాల్లో వన్యప్రాణులకు ఇబ్బంది లేకుండా రెండు వైపులా ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. రాత్రి పూట రెండు నడక మార్గాల్లో భక్తులను నిలిపి వేసేం దుకు అధికారులు చర్యలు తీసుకుంటారని వివరించారు. తిరుమలలో ఐదేండ్ల చిన్నారిపై చిరుత దాడితో తిరుమల తిరుపతి దేవస్థానం అప్రమత్తమైంది. అలిపిరి నడక మార్గంలో భద్రత పెంచాలని నిర్ణయం తీసుకుంది. చిరుతను పట్టుకునేందుకు గాలిగోపురం నుంచి ఏడో మైలు వరకు 30 కెమెరా ట్రాన్స్‌లు ఏర్పాటు చేశారు. రెండు చోట్ల బోన్లు సైతం ఏర్పాటు చేస్తున్నారు. వీటితోపాటు జంతువులు తిరిగే చోట ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని టీటీడీ యోచిస్తోంది. తిరుమలలో గురువారం రాత్రి చిరుత దాడిలో గాయపడ్డ బాలుడు కౌశిక్‌ను టీటీడీ ఈవో ధర్మారెడ్డి పరామర్శించారు. అనంతరం చిరుత దాడి చేసి ప్రాంతాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. దాడి చేసింది చిరుత పిల్ల కావడంతో బాలుడికి ప్రాణాపాయం తప్పిందని తెలిపారు. దాడి జరిగిన సమయంలో భక్తులు పెద్దగా అరవడం, రిపీటర్ స్టేషన్ నుంచి లైట్లు వేయడంతో చిరుత ఆ పిల్లాడిని వదిలేసి వెళ్లిందని పేర్కొన్నారు. చిరుత దాడి నేపథ్యంలో రాత్రి 7 గంటల తర్వాత గాలిగోపురం నుంచి 200 మంది భక్తులను ఒక బృందంగా కలిపి పంపించేలా ఏర్పాటు చేశామని టీటీడీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు. వీరితో పాటు సెక్యూరిటీ గార్డు ఉంటారని అన్నారు. చిన్న పిల్లలు బృందం మధ్యలో ఉండేలా చూసుకోవాలని.. అప్రమత్తంగా ఉండాలని భక్తులకు సూచించారు. శ్రీవారి మెట్టు మార్గంలో సాయంత్రం 6 గంటల వరకు, అలిపిరి నడక మార్గంలో రాత్రి 10 గంటల వరకు భక్తులను అనుమతిస్తామని తెలిపారు. సాయంత్రం 6 గంటల తర్వాత ఘాట్ రోడ్లలో వెళ్లే ద్విచక్ర వాహనదారుల భద్రతకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయంపై ఆలోచిస్తున్నట్టు చెప్పారు. టీటీడీ సివిఎస్వో నరసింహ కిషోర్, సిసిఎఫ్ నాగేశ్వరరావు, డీఎఫ్ఓ సతీష్, టీటీడీ డిఎఫ్ఓ శ్రీనివాస్, విజివో బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఒడి తరహాలో తల్లికి వందనం

ఏలూరు, జూన్ 23 (మనం న్యూస్): మహానాడులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఎన్నికల తొలి విడత మేనిఫెస్టోపై పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు సాగుతున్నాయి. ఊరూరా ప్రచార కార్యక్రమాలను చేపట్టారు టీడీపీ నాయకులు. మేనిఫెస్టోను జనంలోకి తీసుకెళ్లే ప్రయత్నాల్లో ఉన్నారు. రాష్ట్రాన్ని అయిదు జోన్లుగా విభజించి.. ఈ క్యాంపెయిన్ను నిర్వహిస్తోన్నారు. ఇటీవలే చంద్రబాబు జెండా ఊపి ఈ అయిదు బస్సులను ప్రారంభించారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలపై విస్తృతంగా ప్రచారం చేస్తోన్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్చార్జీలు ఇందులో పాల్గొంటోన్నారు. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో అవగాహన సభలను నిర్వహిస్తోన్నారు. తాము అధికారంలోకి వస్తే అమలు చేయడానికి ప్రతిపాదించిన హామీల గురించి ప్రజలకు వివరిస్తోన్నారు. వీటి ప్రచారంలో భాగంగా ఏలూరు జిల్లాలోని నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గల బత్తులవారి గూడెంలో నిర్వహించిన ప్రచార సభలో అపశృతి చోటు చేసుకుంది. హోం శాఖ మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప ప్రసంగిస్తోన్న సమయంలో వేదిక- ఒక్కసారిగా పూర్తిగా కుప్పకూలింది. చినరాజప్పతో పాటు వేదికపై కూర్చున్న మాజీ మంత్రులు పితాని సత్యనారాయణ, పీతల సుజాత, మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.. ధబేల్ మంటూ కిందపడ్డారు. దీనిపై అప్పుడే సోషల్ మీడియాలో సెటైర్లు మొదలయ్యాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు పెద్ద ఎత్తున మీమ్స్కు పని చెప్పారు. ఈ సీన్ రామ్ గోపాల్ వర్మకు పనికొచ్చేలా ఉందంటూ ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకుల భవిష్యత్తుకే గ్యారంటీ లేకుండా పోయిందంటూ చురకలు అంటించడం మొదలుపెట్టారు. దీనితో ఈ వీడియో కాస్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రాజమండ్రిలో నిర్వహించిన మహానాడు వేదికపై నుంచి చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించిన విషయం తెలిసిందే. అధికారంలోకి వచ్చిన వెంటనే మహాశక్తి, యువగళం, ఇంటింటికీ మంచినీరు, పూర్ టు రిచ్, అన్నదాత, బీసీలకు రక్షణ చట్టం.. పేర్లతో కొత్త పథకాలను ప్రవేశపెడతానంటూ మహానాడు వేదికగా ప్రకటించారు. మహిళల స్వయం సమృద్ధి, యువతకు ఉపాధి కల్పించడాన్ని తన బాధ్యతగా తీసుకుంటానని చెప్పారు.

ఇందులో భాగంగా జగన్ ప్రభుత్వ అమలు చేస్తోన్న అమ్మ ఒడి తరహాలో తల్లికి వందనం పేరుతో ప్రతి సంవత్సరం 15,000 రూపాయలను తల్లుల అకౌంట్లో జమ చేయడం, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరినీ ఉచితంగా చదివించడం, కర్ణాటక తరహాలో మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం, బీజేపీ మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తానంటూ చంద్రబాబు ప్రకటించారు.

## నెల్లూరు వైసీపీలో వర్గపోరు..

(మొదటిపేజీ తరువాయి)

విమర్శించారు. పార్టీ మారుతున్నాననే ప్రచారం మానుకోవాల న్నారు. నియోజకవర్గంలో కార్యకర్తలను బలోపేతం చేసి, మళ్లీ ఫైర్ బ్రాండ్లా మారి ఢీ కొంటానన్నారు. రాత్రిపూట పార్టీలో తాగి అనిల్ను ఓడిస్తామంటున్నారు. పగలు జై జగన్ అంటున్నారు. నాకు సినిమా చూపిస్తానని ఒకరు బహిరంగంగా అంటున్నారు. నేను తయారు చేసిన బొమ్మ అనిల్ అని చెబుతున్నారు. దమ్ముంటే సినిమా చూపిం చాలి. లే అవుట్ల వద్ద నేను డబ్బులు తీసుకోలేదు. రేపటి నుంచి స్టార్ట్. ఎవరికీ భయపడను. నెల్లూరు నగర నియోజకవర్గంలో వైకాపా నుంచి నేను తప్ప ఎవరూ పోటీ చేయరు అని అనిల్ వెల్లడించారు.

## జగనన్న సురక్షతో ప్రతి ఒక్కరికి లబ్ధి

(మొదటిపేజీ తరువాయి)

నియమించారన్నారు. 5 కోట్లకు పైగా ప్రజలకు 1.60 కోట్ల కు టుంబాలను కలసి సమస్యలను గుర్తిస్తారని, జగనన్న సురక్ష కార్య క్రమాన్ని వందకు వంద శాతం విజయవంతం చేయాలని సీఎం ఆదేశించారన్నారు. వాలంటీర్లు, గృహ సారథులు ఇంటింటికీ వెళ్లి యాప్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తారన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సీఎం జగన్‌పై, ప్రభుత్వంపై పిచ్చిగా మాట్లాడుతున్నారని మంత్రి ఆదిమూలపు సురేష్ మండిపడ్డారు. 5.30 కోట్ల కుటుంబా లకు అభివృద్ధి సంక్షేమం అందిందా లేదా అని సీఎం చూస్తున్నారని, చివరి అవకాశం అని ఒకరు, ఒక అవకాశం అని మరొకరు వస్తున్నా రని విమర్శించారు. జగన్‌కు ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని, కేంద్రానికి పవన్ ఇచ్చిన స్క్రిప్టు ప్రకారం వారు కూడా ఇలాగే మాట్లాడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వంలో అవి నీతి జరిగిందని అంటున్న వారు దాన్ని నిరూపించాలని మంత్రి ఆది మూలపు సురేష్ సవాల్ చేశారు. ఎస్సీలకు 25 స్కీంలు ఎత్తివేశారని పవన్ ఆరోపణలు చేశారని, దీనిపై త్వరలో వైట్ పేపర్‌ను విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ఎస్సీల కోసం ప్రభుత్వం ప్రతి పథకాన్ని ఎలా అమలు చేస్తుందో చెబుతామని, ఎస్సీలకు సబ్ ప్లాన్ సహా పలు పథకాలను అమలు చేస్తున్నామన్నారు. అంబేద్కర్ భావజాలా న్ని తాము అమలు చేస్తున్నామని, విజయవాడ నడి బొడ్డున అంబేద్కర్ భారీ విగ్రహాన్ని నిర్మిస్తున్నామని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా, పసిబిడ్డల నుంచి పండు ముదుసలి వరకు ఉపయోగపడే ఎన్నో పథకాలు సిఎం జగన్ తీసుకొచ్చారని అన్నాఉ. అడక్కముందే ప్రజల అవస రాలు తెలుసుకుని వాటిని తీరుస్తున్న జగనన్నకు జనం జేజేలు పలుకుతున్నారు. ఎన్నో పథకాలు రూపొందిస్తున్న మీకు ప్రజలంతా రుణపడి ఉంటారు. ఇంకా ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నాయా అని మీరు మరో కార్యక్రమాన్ని రూపొందించారు. ప్రజల సమస్యలు నేరుగా మీకు చెప్పుకునేలా జగనన్నకు చెబుదాం రూపొందించారు. అయినా పరిష్కారం కాని సమస్యలకు జవాబుదారీతనంతో మరో కొత్త కార్యక్రమాన్ని రూపొందించారు. ఇవన్నీ దేశానికి ఆదర్శంగా నిలిచాయి, ఇందులో నేను భాగస్వామ్యం అయినందుకు జన్మజన్మ లా రుణపడి ఉంటానని మంత్రి సురేశ్ అన్నారు. మరోమంత్రి బూడి మాట్లాడుతూ ఇది ఒక మంచి కార్యక్రమం, మీ సంక్షేమ పథకాలు ప్రజలకు అందడం వల్ల వారి ఆనందం వారి కళ్ళలో కనిపిస్తుం దన్నారు. మేం గడప గడపకు వెళ్ళినప్పుడు మేం పథకాల గురించి చెబితే వారి సంతోషం మరిచిపోలేం, మీరు చెప్పిన జగనన్న సురక్ష గురించి టీవీలో చూసిన వారు మేం గడప గడపకు వెళ్ళినప్పుడు మా జగనన్న, మా పెద్ద కొడుకు, మా మనవడు ప్రారంభించబోతు న్నా రంటూ చెప్పడం చాలా ఆనందంగా ఉందన్నారు. మీరు సీఎంగా ప్రమాణం చేసినప్పటి నుంచి పేదల కళ్ళలో ఆనందం కనిపిస్తుంది, మీ ప్రభుత్వంలో నేను మంత్రిగా పనిచేయడం గర్వంగా ఫీలవుతున్నా, సురక్షా కార్యక్రమం వల్ల లబ్దిపొందుతున్న వారందరి తరపునా మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## పవన్ కళ్యాణ్ వల్లనే కాపుల్లో చిచ్చు

(మొదటిపేజీ తరువాయి)

కంటే కూడా ముద్రగడ గొప్ప లీడర్ అని పోసాని కృష్ణమురళి అన్నారు. ఆయన ఏ రోజు రాజకీయంగా, ఆర్థికంగా లబ్ది పొందలే దని తెలిపారు. ముద్రగడకు వెంటనే పవన్ కళ్యాణ్ క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ వల్లే కాపుల్లో చిచ్చు మొదలైంద ని ఆరోపించారు. చంద్రబాబు డైరెక్షన్‌లోనే పవన్ కళ్యాణ్ మాట్లాడు తున్నారని విమర్శించారు. పవన్ కళ్యాణ్ తప్పు చేస్తున్నావ్ అని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా గెలుస్తాడో లేదో కూడా తెలియదని ఎద్దేవా చేశారు. సినిమా ఆర్టిస్ట్ అని మాత్ర మే పవన్‌ను చూసేందుకు జనాలు వస్తున్నారని విమర్శించారు. అయినా పవన్ కళ్యాణ్ కాపులను తిట్టి చంద్రబాబును పొగడ్డమేం టని ప్రశ్నించారు. ఈ రోజుల్లో కూడా చంద్రబాబుకి సపోర్ట్ చేయడమేంటని నిలదీశారు. లోకేశ్, చంద్రబాబు కంటే పవన్‌కళ్యాణ్ చాలా మంచివాడు.. ఇప్పిడిలా ఎందుకు అయిపోయాడో తెలియడం లేదని అన్నారు. మీ కాపుల్ని తిట్టుకుని నువ్వే దూరం చేసుకుంటు న్నావని పవన్‌కు పోసాని సూచించారు. చంద్రబాబు ఏ రోజు తన వర్గం నేతలను తిట్టలేదని గుర్తుచేశారు. అభిమానుల చేత బండబూ తులు తిట్టించడం మగతనం కాదని.. సినిమాల్లో తప్ప రాజకీయాల్లో హీరో కాదనే విషయాన్ని పవన్ కళ్యాణ్ గుర్తించాలని కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం ఎద్దేవా చేశారు. కాపుల గురించి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడుందని పవన్‌పై విరుచుకుపడ్డారు. మీ బెదిరింపులకు భయపడే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. కాకినాడలో పోటీచేయడం చేతకాకపోతే.. పిఠాపురంలో తనపై పోటీ చేసి గెలవా లని సవాలు విసిరారు. ఈ మేరకు పలు ప్రశ్నలతో పవన్ కళ్యాణ్‌పై లేఖాస్త్రాన్ని సంధించారు. మరోవైపు పవన్ కళ్యాణ్ పొలిటీషియనే కాదు.. పెయిడ్ ఆర్టిస్ట్ అని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. పవన్ చదివేది చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్టేనని విమర్శించారు. చంద్రబాబుకు ప్రజాసమస్యలు ఏ మాత్రం పట్టవని అన్నారు.

## పైపాళ్యంరోడ్డుపై నడిచేది ఎలా సారూ



కుప్పం, జూన్ 23, మనం న్యూస్ : కుప్పం మండలం సంబంధించి పైపాల్యం లో చెరువు ను తలపిస్తున్న తారు రోడ్డు ఈ రోడ్డు పై నడిచేదెలా సారూ అంటు పై పాల్యం గ్రామస్థుల ఆవేదన.కుప్పం, కృష్ణగిరి జాతీయ రహదారి నుండి పైపాల్యం గ్రామానికి వెళ్ళే ప్రధాన తారు రోడ్డు గుంతల మాయమై వర్షపు నీరు గుంతల్లో చేరి చెరువు కుంటలను తలపిస్తున్నాయి. ఈ రోడ్డుపై వాహన చోదకులు, నడిచి వెళ్ళే ప్రజలు ఎలా వెళ్లాలంటు పైపాళ్యం గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంవత్స రాల క్రితం ప్రజల సౌకర్యార్థం తారు రోడ్డు వేసిన సంభందిత అధికారులు ప్రస్తుతం ఈ రోడ్డు మైంటెనెన్స్ ను గాలికి వదిలేశారు అని ప్రజల ఆరోపిస్తున్నారు. పలుసార్లు సంబంధిత అధికారులకు రాధా పూర్వకంగా అర్జునులు ఇచ్చి మొరపెట్టుకున్న కూడా ఫలితం లేకుండా పోయింది. ఇకనైనాసంభందిత అధికారులు స్పందించి పైపాల్యం రోడ్డును అభివృద్ధి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌కు విశేష స్పందన



పూతలపట్టు, జూన్ 23, మనం న్యూస్ : ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కి ప్రజల నుండి విశేష స్పందన వచ్చిందని పూతలపట్టు పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక అన్నారు. పూతలపట్టు మండలం వే నూతన పల్లెలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ప్రోగ్రాం లో పాల్గొన్నారు. గ్రామంలో ప్రజలు బీపీ షుగర్ రక్తపరీక్షలు చేసుకొని మందులు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ప్రోగ్రాం తో పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నామని ప్రజలు వీటిని సద్దినోగం చేసుకోవాలన్నారు ప్రైవేట్ ఆస్పత్రులు ఆర్ఎంపీ డాక్టర్ వద్దకు వెళ్లి ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే హెచ్ పి నిహారిక. ఏఎన్ఎం దేవి ప్రియ. హెల్త్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం రైతు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## గంగమ్మ అలంకార మండపానికి భూమి పూజ



శ్రీకాళహస్తి, జూన్ 23, మనం న్యూస్ : శ్రీకాళహస్తి పట్టణంలోని బీపీ అగ్రహారం నడివీధి గంగమ్మకు ఎదురుగా ఉన్న స్థలంలో స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూదన రెడ్డి అలంకార మండపంకు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు.సుమారు రూ.10 లక్షల రూపాయలతో ఎమ్మెల్యే సహకారంతో ఈ మండపం ఏర్పాటు చేస్తున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండపం పనులు త్వరగా పూర్తిచేసి అందించాలని స్థానిక నాయకులకు సూచించారు.అనంతరం ఎమ్మెల్యేను స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి హాజరైన మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పసుపు, కుంకుమ, గాజులు, జాకెట్లు, బొందారాలు అందజేశారు.కార్యక్రమంలో రత్నం రెడ్డి, కృష్ణా రెడ్డి,ఆర్కాట్ శంకర్ ,భరత్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, వెంకట ముని రెడ్డి, రవికుమార్, కంద స్వామి శెట్టి, లక్ష్మీపతి రెడ్డి, ఆర్కాట్ మురళి, ముత్తు, కృష్ణారెడ్డి, ముని కృష్ణారెడ్డి ట్రస్ట్ బోర్డు సభ్యులు మున్నా ,జయ శ్యామ్, ఏ. బాబు ,సురేష్ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం



శ్రీకాళహస్తి, జూన్ 23, మనం న్యూస్ : శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి నెల్లూరు వాస్తవ్యులు బండి వేణుగోపాల్ రెడ్డి రూ.1,01116లను విరాళంగా అందజేశారు.శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులుకి శుక్రవారం విరాళాన్ని అందజేశారు. అమ్మవార్ల దర్శనార్థం విచ్చేసిన భక్తుల కోసం ఏర్పాటుచేసిన నిత్య అన్నదానానికి విరాళాలను అందజేసిన బండి వేణుగోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులుకి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లదర్శనం కల్పించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, పట్టణ ప్రముఖులు అడ్వకేట్ లక్ష్మీపతి, శశి తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

- టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి

తిరుపతి, జూన్ 23, మనం న్యూస్ : సిమ్స్ కు వచ్చే పేషెంట్స్ కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని టిటిడి ఈవో ఏవి ధర్మారెడ్డి తెలియజేశారు. శుక్రవారంజేఈవో సదా భార్గవి, ఎఫ్.ఎ సి.ఎ.ఓ. బాలాజి, టిటిడి చీఫ్ ఇంజనీర్ డి.నాగేశ్వరరావు, సిమ్స్ సంచాలకులు డాక్టర్ బి.వెంగమ్మతో కలిసి న్యూరాలజి, న్యూరోసర్జరీ, ప్రాణదానం వార్డు, జనరల్ వార్డ్, ఆపరేషన్ థియేటర్లు సందర్శించి పలు సూచనలు చేసి వాటిని మరింత వేగవంతంగా అత్యాధునికమైన వసతులతో అభివృద్ధి చేసి రోగులకు మరిన్ని నాణ్యమైన వైద్య సేవలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం స్విమ్స్ కమిటి హాల్లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అలాగే నలుమూలల నుండి స్విమ్స్కు వచ్చే పేషంట్స్కు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దానికి అనుగుణంగా కావాల్సిన అభివృద్ధి పనులపై స్విమ్స్కు అవసరమయ్యే వైద్య పరికరాలు, యంత్రాలుకొనుగోలుకు టిటిడి ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిమ్స్ మెడికల్ సూపరింటెం



డెంట్ డావ రామ్, టిటిడి పిఆర్ఓ టి.రవి, ఐటి జనరల్ మేనేజర్ సందీప్ కుమార్రెడ్డి, టిటిడిఇంజనీరింగ్ సిబ్బంది, స్విమ్స్ కార్డియాలజి విభాగాధిపతి డావ రాజశేఖర్,న్యూరోసర్జరీ విభాగాధిపతి డావ రమేష్ చంద్ర, న్యూరోసర్జరీ సీనియర్ ప్రొఫెసర్ డావ బి.సి.యం.ప్రసాద్,



గ్యాస్ట్రోఎంట్రాలజి విభాగాధిపతి డావ వెంకటరామి రెడ్డి న్యూరాలజి ప్రొఫెసర్ డావ నందగోపాల్, ఆర్.యం.ఓ.డావ కోటిరెడ్డి, బయో స్పెషల్ ఆఫీసర్ డా. జయచంద్రారెడ్డి, ఎ.డి నర్సింగ్ సూపరింటెండెంట్ ప్రభావతి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చీటీలు చదివి చీటింగ్ మాటలు చెప్పి ప్రజలను మభ్య పెట్టకు నారా లోకేష్

- ప్రజలు మీ మాయమాటలు నమ్మే రోజులు పోయాయి
- తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి

తిరుపతి, జూన్ 23, మనం న్యూస్: గత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో వెంకటగిరి అభివృద్ధి గూర్చి పట్టించుకొన్న పాపాన పోలేదని దోచుకోవడం దాచుకోవడం తోనే సరిపోయిందని ఎంపీ గురుమూర్తి ఏద్దేవా చేసారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంపీ నిధుల నుండి వెంకటగిరి పట్టణంలో వెలుగులు నింపేందుకు రూ.1.05 కోట్లు ఎల్ఇడి లైట్ల కోసం కేటాయించి వెలుగులు నింపామని చెప్పారు.వెంకటగిరి పట్టణంలో సిమెంట్ రోడ్ల నిర్మాణం కోసం సుమారు రూ.13 లక్షలు, వెంకటగిరి నియోజకవర్గం బాలాయపల్లి మండలం కామకూరులో 8 లక్షల రూపాయలతో వాటర్ ప్లాంట్ నిర్మించామని తెలియజేసారు.వెంకటగిరి నియోజకవర్గ పరిధిలో రోడ్ల విస్తరణ, మరియు పటిష్టత కోసం కేంద్ర ప్రభుత్వం నుండి రూ.45 కోట్లు సిఆర్ఐఎఫ్ మంజూరు చేయించామని ఆయన అన్నారు.వెంకటగిరి పట్టణం గుండా వెళ్తున్న జాతీయ రహదారి 565 పై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి రూ.1.04 (ఒక కోటి నాలుగు లక్షల రూపాయలు) నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయని త్వరలోనే నిధులు మంజూరు అవుతాయాని తెలియజేసారు.నారా లోకేష్ పాదయాత్రలో భాగంగా వెంకటగిరి పట్టణంలో జరిగిన సభలో మాట్లాడుతూ వెంకటగిరి రైల్వేస్టేషన్ దగ్గరలో జాతీయ రహదారి 565 పై హై- లెవెల్ బ్రిడ్జి నిర్మాణం గూర్చి ఎవరూ పట్టించుకోలేదని మాట్లాడటం హాస్యాస్పదం అని ఆయన అన్నారు.ఈ బ్రిడ్జి నిర్మాణం గూర్చి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి గారికి 2021 లోనే ప్రతిపాదనలు పంపామని 22- 23 బడ్జెట్లో నిధులు కేటాయిస్తామని సమాధానం ఇచ్చారని ఆయన అన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం గూర్చి మరోసారి కేంద్ర మంత్రిని కలవనున్నామని అయన తెలియజేసారు.ముఖ్యంగా వెంకటగిరి కేంద్రియ విద్యాలయంలో పదవ తరగతి వరకు మాత్రమే చదివేందుకు అవకాశం ఉండేదని తరువాత ఇంటర్ చదివేందుకు ఇబ్బందులు పడుతున్నారని కేంద్రం ప్రభు



త్వం దృష్టికి తీసుకెళ్లి ఈ విద్యా సంవత్సరం నుండి ఇంటర్ విద్య ప్రారంభించారని అన్నారు.కలిచేడు, తలుపురులోని కేంద్ర ప్రభుత్వ కార్మిక శాఖకు సంబందించిన పాఠశాలలు సిదిలావస్థలో ఉండగా పలుమార్లు అత్యవసర ప్రజా ప్రాముఖ్యత నేపథ్యంలో పార్లమెంట్లో కేంద్ర మంత్రికి తెలియజేయడం జరిగింది. తదుపరి జరిగిన అధ్యయనంలో పాఠశాలలు పూర్తి శిదిలావస్థకు చేరుకొన్నాయని ఆధునీకరించడం కుదరదని నూతన పాఠశాల భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంప వలసిందిగా సిపిడబ్ల్యాడి వారిని ప్రతిపాదనలు పంపవలసినదిగా ఆదేశించడం జరిగిందని ప్రతిపాదనలు అందిన తదుపరి నిధులు మంజూరు చేస్తామని సమాధానం ఇచ్చారని చెప్పారు.తాను ఎంపీ అయిన రెండు సంవత్సరాల కాలంలోనే గౌరవ ముఖ్యమంత్రి సూచనలు సహకారంతో తిరుపతి పార్లమెంట్ అభివృద్ధిపై, సమస్యల దృష్టి సారించానని ఆయన తెలియజేసారు.లోకల్ లీడర్లు రాసిచ్చిన చీటీలు చదవడం మానుకోవాలని హితవు పలికారు. ఇలాంటి చర్యలతో యువగళం పాదయాత్ర ఇప్పటికే ప్రజాధారణ కోల్పోయిందని అసత్య ప్రచారాలు చేస్తే ప్రజలే బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని ఎంపీ గురుమూర్తి అన్నారు.

## శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు



రామసముద్రం, జూన్ 23, మనం న్యూస్: రామసముద్రం మండలం కురిజల పంచాయతీ గ్రామంలో వెలసి ఉన్నటువంటి శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం అమ్మవారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.అమ్మవారి దర్శనం కోసం భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## యల్లంపల్లి గిరిజన కాలనీలో మళ్ళీ బడికి కార్యక్రమం

శ్రీకాళహస్తి, జూన్ 23, మనం న్యూస్ : ప్రగతి సంస్థ, తిరుపతి వారి ఆద్వర్యంలో శ్రీకాళహస్తి మండలం లోని యల్లంపల్లి గ్రామంలో మళ్ళీ బడికి కార్యక్రమం గ్రామ సర్పంచ్ వనమ్మ ఆద్వర్యంలో జరిగినది. ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశం మరియు గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగినడి. బడికి వెళ్లని పిల్లల తల్లి తండ్రులతో సమావేశమై వారి చదువు యొక్క ప్రముక్యతను గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి అద్యక్షత వహించిన సర్పంచ్ వనమ్మ మాట్లాడుతూ గ్రామంలో బడిఈడు పిల్లలు అందరు బడిలో ఉండుటకు ప్రజలందరితో కలసి కృషి చేస్తానని తెలిపారు. పల్లం ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు ఆనంద్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నాడు నేడు, జగనన్న విద్యా కానుక, జగనన్న వసతి దీవెన తదితర కార్యక్రమాల ద్వారా మెరుగైన విద్యను మరియు మౌళిక సౌకర్యాల కల్పన ప్రభుత్వం కల్పించడం జరుగుతోంది, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తల్లి తండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చవలేనని, అవసరమైన ఎడల విద్యార్థులకు దాతల సహాయంతో రవాణా సౌకర్యం మరియు వసతి గృహాలలో వసతి కలిగించడం జరుగుతుందని తెలిపారు. ప్రగతి డైరెక్టర్ కెవి రమణ మాట్లాడుతూ ప్రగతి సంస్థ ఆద్వర్యంలో శ్రీకాళహస్తి, ఏర్పేడు మరియు రేణిగుంట మండలాలలోని గ్రామాలలో తల్లి తండ్రులకు అవగాహన కల్పించడం జరుగుచున్నదని, ప్రభుత్వ సిబ్బంది సమన్వయంతో పాఠశాలలకు వెళ్లని విద్యార్థులను గుర్తించి తిరిగి వారిని బడులలో చేర్చడం జరుగుచున్నదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో పాటు విద్యాభివృద్ధి కొరకు ఉచిత బోజనం, బట్టలు, పుస్తకములతో పాటు మౌళిఖ వస



తుల కల్పనకు అనేక కార్యక్రమాలను ప్రభుత్వం వారు చేపట్టం జరిగిందని తెలిపారు. ప్రగతి కోఆర్డినేటర్ తులసీరాం రెడ్డి మాట్లాడుతూ ప్రగతి సంస్థ ద్వారా గ్రామాలలో బడికి పోని పిల్లలను గుర్తించి వారిని తిరిగి పాఠశాలల్లో చేర్చడం, బాల కార్మిక వ్యవస్థ మరియు బాల్య వివాహాల వలన కలుగు నష్టాలను గురిచి ప్రజలకు తెలియచేయడం తో పాటు బాలల హక్కుల సాధనకై కృషి చేయుచున్నదని తెలిపారు. అలాగే బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు కొరకు గ్రామాలలో అవగాహనా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు రెడ్డప్ప, బాబు, మోహన్ బాబు, వెంకట్రామ య్య,లావణ్య, సిఆర్పిలు సురేష్, ప్రసాద్, సచివాలయం సిబ్బంది జ్యోతి, అరుణ, తల్లి తండ్రుల కమిటీ సభ్యులు గురవయ్య, అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు, బాలల సంఘం సభ్యులతో పాటు ప్రగతి సిబ్బంది శిరీష, ప్రభాకర్, రామచంద్రయ్య, వెంకటేష్, శివారెడ్డి పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలను తొలగించిన విఆర్వో



తొట్టంబేడు, జూన్ 23, మనం న్యూస్: అక్రమ కట్టడాలపై ఉక్కు పాదం మోపిన రాజీవ్ నగర్ విఆర్ఓ విజయ్ కుమార్ అక్రమంగా ఇల్లు నిర్మాణం చేస్తే సహించేది లేదన్నారు.నిజమైన పట్టాదారుడు తప్ప రాజీవ్ నగర్ లోఎవరైనా ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఖాళీ స్థలంలో ఇల్లు నిర్మించుకోవాలంటే తాసిల్దార్ కార్యాలయంకు వచ్చి పట్టాను చూపించి తాసిల్దారు పటాను పరిశీలించిన తరువాత ఇల్లు నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. శుక్రవారం అయిన శ్రీకాళహస్తి పట్టణ తాసిల్దార్ రూప్ చందు ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి- పిచ్చటూరు ప్రధాన రోడ్డు మార్గంలో రాజీవ్ నగర్ లోని గిరిజన గురుకుల కళాశాల సమీపంలో రోడ్డు కు ఆనుకొని ఉన్న అక్రమ కట్టడాలను శుక్రవారం తొలగించారు. ఆక్రమణలు తొలగించేటప్పుడు ఎవరైనా అడ్డుపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## విద్యుత్ షాక్‌తో మృతి చెందిన వారికి మంత్రి ఆర్థిక సహాయం



కుప్పం, జూన్ 23, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీ కి సంబంధించి తంబీ గానీపల్లి లోఇటీవల పాడిమోస్తూ విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారుపల్లెబాట పర్యటనలో బాగంగా వారి కుటుంబసభ్యులకు చెక్కులు అందించిన రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భగనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైఎస్ఆర్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యస్‌సివిని టీడీపీలోకి ఆహ్వానించిన సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి, జూన్ 23, మనం న్యూస్: మాజీ ఎమ్మెల్యే యస్ సి వి నాయుడు టీడీపీలోకి రావడం బొజ్జల సుధీర్ రెడ్డికి ఇష్టం లేదంటూ వచ్చిన వదంతులకు తెర దించారు సుధీర్ రెడ్డి. శుక్రవారం సుధీర్ రెడ్డి తన ముఖ్య అనుచరులతో కలసి యస్. సి వి ఇంటికి వెళ్లి టీడీపీ లోకి ఆహ్వానించారు. నాయుడు తన కుటుంబానికి అత్యంత సన్నిహితులని చెప్పారు. టీడీపీలోకి అయన రావడం తనకు సంతోషదాయకమన్నారు. రాష్ట్రంలో వైసిపీ రాక్షస పాలన పోయి రాముడి పాలన వచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని ఎస్ సి వి నాయుడు ఈ సందర్భంగా చెప్పారు. కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే సత్రవాడ మునిరామయ్య, గురుదశరధన్, నారాయణ యాదవ్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## నేడు మండల కార్యాలయంలో నిరుపయోగంగా ఉన్న ట్రాక్టర్ల వేలంపాట



శాంతిపురం, జూన్ 23, మనం న్యూస్: శాంతిపురం మండల కార్యాలయం ఆవరణలో గత కొన్నేళ్లుగా నిరుపయోగంగా మారి తుప్పు పట్టిన రెండు ట్రాక్టర్లను మండల పరిషత్ అనుమతితో చిత్తూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వారి ఆధ్వర్యంలో నేడు వేలంపాట నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఏఎస్ హేమమాలిని ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్న 12 గంటల నుండి ఈ వేలం నిర్వహించ నున్నట్లు ఆమె ప్రకటనలో పేర్కొన్నారు. సదరు వేలం పాటలో పాల్గొనే వారు ధరావత్తు రూ 20,000 లను శాంతిపురం మండల పరిషత్ అధికారి, మండల ప్రజా పరిషత్ శాంతిపురం పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ తీసుకుని ఎంపీడీవో కార్యాలయంలో వేలంపాట సమయంలో సమర్పించాలని తెలిపారు. వేల ముగిసిన పిదప 18 శాతం జీఎస్టీ తో పాటు మిగిలిన డబ్బులు చెల్లించి వేలంపాటదారు ట్రాక్టర్లను పొందవచ్చని ఆమె పేర్కొన్నారు.

# శ్రీవాణి నిధులపై శ్వేతపత్రం విడుదల చేసిన టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి

తిరుమల, జూన్ 23, మనం న్యూస్: శ్రీ వేంకటేశ్వర ఆలయ నిర్మాణ ట్రస్టు(శ్రీవాణి) నిధులపై టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డితో కలిసి శ్వేతపత్రం విడుదల చేశారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ టీటీడీ బోర్డు తీర్మానం నం.388 ప్రకారం సనాతన హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా పురాతన దేవాలయాల పునరుద్ధరణ, కొత్త ఆలయాలు, చిన్న ఆలయాల(భజనమందిరాలు) నిర్మాణానికి తోడ్పాటును అందించే ప్రధాన లక్ష్యంతో 2018 ఆగస్టు 28న శ్రీవాణి ట్రస్టు ఏర్పాటైందన్నారు. అదేవిధంగా, 2019 సెప్టెంబర్ 23న బోర్డు తీర్మానం 23 ప్రకారం శ్రీవాణికి రూ.10,000/- విరాళం ఇచ్చిన దాతలకు ఒకసారి విఐపి బ్రేక్ దర్శనం కల్పించాలని టీటీడీ నిర్ణయించింది. అప్పటినుండి ట్రస్టు వాస్తవ కార్యాచరణ ప్రారంభమైంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మత్స్యకార కాలనీల్లో ఆలయాల నిర్మాణానికి గాను టీటీడీ చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమానికి నిధులు వెల్లువెత్తాయి. ఈ ఏడాది మే 31వ తేదీ వరకు, ఆన్లైన్, ఆఫ్లైన్లో భక్తులు శ్రీవారికి రూ.860 కోట్లకు పైగా విరాళాలు అందించారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా 8.25 లక్షల మంది భక్తులు శ్రీవేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. 176 పురాతన ఆలయాల పునరుద్ధరణకు రూ.93 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల్లో ఒక్కొక్కటి రూ.10 లక్షల వ్యయంతో మొత్తం 2,273 ఆలయాల నిర్మాణానికి ఆమోదం తెలిపామని, వీటిలో 1953 ఆలయాలను ఎపి దేవాదాయ శాఖ, 320 ఆలయాలను సమరసత సేవ ఫౌండేషన్ నిర్మిస్తాయని వివరించారు. టీటీడీ పరిపాలన పూర్తి పారదర్శకంగా నడుస్తోందని, ఇందులో భాగంగా ఇప్పటికే టీటీడీ ఆస్తులు, ఫిక్స్డ్ డిపాజిట్లు, బంగారం డిపాజిట్లపై శ్వేతపత్రం విడుదల చేశామని ఛైర్మన్ చెప్పారు. ప్రస్తుతం శ్రీవాణి ట్రస్ట్ నిధుల వినియోగంపై శ్వేతపత్రాన్ని విడుదల చేశామన్నారు. శ్రీవాణి నిధుల వినియోగంపై సందేహాలను నివృత్తి చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, నిధులు దుర్వినియోగం అవుతున్నాయని కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం చేస్తున్న నిరాధార ఆరోపణలను నమ్మవద్దని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ నిధులను పురాతన ఆలయాల పునరుద్ధరణ, నూతన ఆలయాల నిర్మాణాలకు వినియోగిస్తున్నామని పునరుద్ఘాటించారు.ఈవో ఎవి.ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్టు నిధుల వ్యవహారంపై కొందరు పీఠాధిపతులు, వీహెచ్పీ నేతలు తనను కలిసినప్పుడు అన్ని పత్రాలు, బ్యాంకు ఖాతాలు, బ్యాలెన్స్ మొత్తం వివరాలు చూపానన్నారు. ఈ వివరాలపై విశ్వహిందూ పరిషత్ సెంట్రల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు శ్రీ రాఘవులు కూడా పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. ఎవరైనా నిరాధార ఆరోపణలు చేసే ముందు లక్షలాది మంది భక్తుల మనోభావాలు దృష్టిలో ఉంచుకోవాలని, ఇలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఏపీడీ మధుబాబు



రామసముద్రం, జూన్ 23, మనం న్యూస్: మండలం లోని ఆర్ నడుంపల్లి పంచాయతీ మరియు ఎలవ నెల్లూరు పంచాయతీలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం ఏ పీ డి మధుబాబు తనిఖీ చేశారు.ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీలో ఎలాంటి అవకతవకలు జరిగిన సహించేది లేదని ప్రతి పంచాయతీలోనూ ఉపాధి హామీ కూలీలను పెంచాలని అదేవిధంగా మండలంలో నాలుక పంచాయతీలలో క్షేత్ర సహాయకులు పనులు జరగలేదని వాటిని వీలైనంత తొందరగా భర్తీ చేయాలని ఏపీవో గౌరీ శంకర్ ను ఆదేశించారు. ఖాళీగా ఉన్న పంచాయితీలు ఉలపాడు, ఎలకపల్లి, కమ్మవారి పల్లి, కాపల్లి,గ్రామ పంచాయతీలలో క్షేత్ర సహాయకులు ఇందుకుగాను అర్హులైన అభ్యర్థులను అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే విధంగా ఏపీవో గౌరీశంకర్ ను ఆదేశించారు.కావలసిన అర్హతలు పదవ తరగతి ఉత్తీర్ణత,ఉపాధి హామీలో 25 రోజుల పని దినాలు చేసిఉండాలి,పంచాయతీలో ఏ వర్గానికి చెందిన సర్పంచి అయినచో అదే వర్గానికి చెందిన అభ్యర్థి దరఖాస్తు చేసుకోవచ్చు,చదువుకోని ఫీల్ అసిస్టెంట్ల ను ఏ ప్రాతిపదికన నియమించారు.వారిని ఆస్థానం నుంచి తొలగించి చదువుకున్న వారికి అవకాశం కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ డి మధుబాబు,ఏపీవో గౌరీ శంకర్,జేఈ,టెక్నికల్ అసిస్టెంట్లు చిన్నప్ప,గీతా మాధురి,మరియు ఫీల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న రఘు ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



బంగారుపాలెం, జూలై 23, మనం న్యూస్ : బంగారుపాలెం మండలంలోని ముంగరమడుగు గ్రామపంచాయతీ పరిధిలో ముంగరమడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత 10.సంవత్సరాలగా పనిచేస్తూ బంగారుపాలెం మండలం చికూరుపల్లి పాఠశాలకు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు రఘు కు ముంగరమడుగు మాజీ సర్పంచి భువనేశ్వరి నాగరాజా. వైస్ సర్పంచి చంద్ర. మిడ్ డే మిల్స్ మహిళలు గ్రామస్తులు స్థానిక ఎంఈఓ నాగేశ్వరావు. ఏమి ఒట్టు రమేష. నూతనముగా ముంగరమడుగు పాఠశాలకు ఉపాధ్యాయుడిగా పదవి పదవులు చేపట్టిన మునిరత్నం. పలువురు గ్రామస్తులు ఉపాధ్యాయుడు రఘుకు పూలమాలవేసి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగముగా మాజీ సర్పంచి భువనేశ్వరి నాగరాజా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజా లు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన నేర్పించి గ్రామస్తులకు అందుబాటులో ఉండి చదువుతోపాటు ఆటపాటలతో విద్యార్థులతో కూడి మెదిగిన ఉపాధ్యాయిని రఘుని బదిలీపై వెళ్తున్న సందర్భంగా గ్రామస్తులు బాధగా ఉందని కొనియాడారు. అనంతరం ఎంఈఓ కు నాగేశ్వరావుకు ఎంఈఓ 2 రమేష్ కు గ్రామస్తులు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు ఉపాధ్యాయులు విద్యార్థి మిత్రులు తల్లిదండ్రులు మిడ్ డే మీల్స్ మహిళలు పాల్గొన్నారు

# మా మధుసూదన్ రెడ్డి మళ్ళీ గెలుస్తారు

- ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తా
- వైకపా కిరణ్‌మా సుధీర్ రెడ్డే గెలుస్తారు లేకుంటే రాజకీయ సన్యాసం చేసి ఊరు వదిలి వెళ్లి పోతా
- టీడీపీ సన్నీ అధికార, ప్రతిపక్ష ఎస్సీ విభాగం నాయకుల సవాల్, ప్రతి సవాల్



శ్రీకాళహస్తి, జూన్ 23, మనం న్యూస్ : అసెంబ్లీ ఎన్నికలు ఇంకా దగ్గర పడలేదు. పోటీలో నిలబడే అభ్యర్థులు ఎలా ఉన్నా ద్వితీయ శ్రేణి నాయకులు రాజకీయ వేడిని రగిలిస్తున్నారు. అందునా వైసిపీ, టీడీపీ కి చెందిన దళిత నేతలు ఇద్దరు డీ అంటే డీ అంటున్నారు. గతం లో నాయకులు సవాల్ విసిరితే ప్రతి సవాల్ చేశారే కానీ ఒకే వేదిక మీద సవాల్ ను స్వీకరించి ప్రతి సవాల్ చేయడం ఇదే మొదలు అనుకుంటా. అది కూడా తమ నాయకుడు ఓడిపోతే రాజకీయ సన్యాసం చేయడం తో పాటు ఊరు వదిలి వెళ్ళతామని చెప్పడం.అదికూడా శ్రీకాళహస్తి పాత్రికేయుల సమక్షంలో ప్రెస్ క్లబ్ వేదికగా.రానున్న సాధారణ ఎన్నికల్లో తమ నాయకుడే ఎమ్మెల్యేగా గెలుపొందుతాడనీ, అలా కాకుంటే రాజకీయ సన్యాసంతో పాటు ఊరొదిలి వెళ్తామంటూ అధికార వైసిపి, ప్రతిపక్ష టీడీపీ ఎస్సీ విభాగం నాయకులు సవాల్ విసురుకున్నారు. స్థానిక శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో వైసీపీ ఎస్సి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు గాదిపాకుల కిరణ్, టిడిపి ఎస్సీ సెల్ పట్టణాధ్యక్షుడు కూలి సన్నీ శుక్రవారం సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిపై, బొజ్జల సుధీర్ రెడ్డిపై తమకున్న అభిమానాన్ని ఇద్దరు చాటుకున్నారు. 2024 ఎన్నికల్లో తమ నాయకుడు బియ్యపు మధుసూదన్ రెడ్డి మరోసారి 50 వేల పై చిలుకు ఓట్ల మెజారిటీతో గెలుపొందడం ఖాయమని గాదిపాకుల కిరణ్ జోష్యం చెప్పారు. అలా జరగకుంటే కూలి సన్నీ చెప్పినట్లుగా తాను రాజకీయ సన్యాసం పుచ్చుకోవడమే కాకుండా శ్రీకాళహస్తిని వదిలిపోతానంటూ అంగీకార పత్రాన్ని మీడియా ముందు ఉంచారు. ప్రతిగా కూలి సన్ని స్పందిస్తూ తన సవాలును స్వీకరించినందుకు కిరణ్ కుఅభినందనలు తెలియజేశారు. నా సవాలుకు నేను కట్టుబడి ఉన్నాననీ, వచ్చే ఎన్నికల్లో సుధీర్ రెడ్డి గెలవకపోతే రాజకీయ సన్యాసం తీసుకోవడం, ఊరొదలి వెళ్లడం ఖాయమని స్పష్టం చేశారు. అభివృద్ధికి చిరునామా బొజ్జల కుటుంబమనీ, సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడమే కాకుండా మంత్రి పదవి కూడా దక్కుతుందన్న ధీమాను వ్యక్తం చేశారు. ముప్పై ఏళ్లల్లో బొజ్జల కుటుంబం చేయలేని అభివృద్ధిని ఐదేళ్లలోనే చేసి చూపిన బియ్యపు మధుసూదన్ రెడ్డి మరింత కాలం ఎమ్మెల్యేగా కొనసాగడంలో ఆశ్చర్యమేమీ లేదని కిరణ్ కితాబిచ్చారు. ఎస్సీలను అందలమెక్కించిన మధుసూదన్ రెడ్డిని వారే మళ్ళీ అధికారంలో కూర్చోబెడతారంటూ ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ నాయకుడు శివ పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు



శాంతిపురం, జూన్ 23, మనం న్యూస్: శుక్రవారం ప్రారంభించిన మరో ప్రతిష్టాత్మక కార్యక్రమం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా 15004 గ్రామ వార్డు సచివాలయం పరిధిలో నెలరోజులపాటు నిర్వహించనున్నారు. ఈనెల 24 నుండి గృహ సందర్శన ద్వారా వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం మీద ప్రజలకు ఉన్న అభిప్రాయాన్ని తెలుసుకోవడానికి ఇంటింటికి వెళ్లి వివరాలను సేకరిస్తారు. సచివాలయానికి వెళ్లి ప్రజా సమస్యల ద్వారా వచ్చిన టోకెన్ నెంబర్ను సర్వీస్ రిక్వెస్ట్ నంబర్ను వాలంటీర్లతో కూడిన టీం ప్రకటించిన తేదీల ప్రకారం ఆ గ్రామంలో మండల స్థాయి అధికారులు ద్వారా క్యాంపు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. జూలై 1 నుండి క్యాంపులు నిర్వహణ నిర్వహిస్తూ మండల స్థాయి అధికారులు ఒక బృందంగా ఏర్పడి ప్రతి సచివాలయంలో క్యాంపు నిర్వహించి ప్రజా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే ప్రయత్నం చేస్తారు. జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా మండల అధికారులకు శుక్రవారం జరిగిన లైవ్ టెలికాస్ట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సచివాలయ కేంద్రంలో జిల్లా అధికారులతో శుక్రవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ఎంపీపీ కే వసుంధర కోదండ రెడ్డి జెడ్పిటిసి ఎస్ శ్రీనివాసులు మండల పార్టీ కన్వీనర్ బుల్లెట్ దండపాణి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఎం సుబ్రహ్మణ్యం, అధికారులు ఎంపీడీవో ఏఎస్ హేమామాలిని, మండల అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బస్సు ఇద్దరు యువకులు మృతి



శాంతిపురం, జూన్ 23, మనం న్యూస్: మండల పరిధి లోని కడపల్లి సమీపంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల వద్ద శుక్రవారం ఉదయం ఓ ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు (నా285381)ఢీకొన్న ఘటనలో శివరాం(22) అనే యువకుడు సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. రాళ్ళబుదుగూరు పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కెనమాకులపల్లి పంచాయతీ బో యిన పల్లి గ్రామానికి చెందిన నాగభూషణం చెంగమ్మ ల ఏకైక కుమారుడు శివరాం (22) కుప్పం నుండి తమ సొంత పనిపై వెళ్లి తిరిగి వస్తుండగా డిగ్రీ కళాశాలలో పరీక్ష రాసి వస్తున్న అదే గ్రామానికి చెందిన మురుగన్, సుమతి దంపతుల తనయుడు బాలు (23)ను తన వెంట తీసుకువస్తుండగా కడపల్లి సమీపం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఎదురుగా వీకోట వైపు నుండి వస్తున్న ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది దీంతో శివరాం సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కో ల్పోయాడు. మరో యువకుడు బాలును స్థానికులు పిఈఎస్ ఆ సుపత్రికి 108 వాహనంలో తరలించగా చికిత్స పొందుతూ బా లు మృతి చెందినట్లు పిఈఎస్ మెడికల్ కళాశాల వైద్యులు నిరాధరించారు. రాళ్ళబూదుగూరు పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# విద్యుత్ చార్జీల పెంపుపై 30న జరిగే ధర్నాల్లో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు



బుచ్చినాయుడు కండ్రిగ, జూన్ 23, మనం న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల రాష్ట్రంలో ప్రజలపై విధిస్తున్న విద్యుత్ చార్జీల భారాలకు వ్యతిరేకంగా ఈనెల 30వ తేదీన విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద జరిగే ధర్నాలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పిలుపునిచ్చారు.శుక్రవారం నాడు మండల కేంద్రమైన బుచ్చినాయుడు కండ్రిగ లో నియోజకవర్గ ఇన్చార్జి దాసరి జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజల పైన విద్యుత్ ఛార్జీలు భారాలు మోపుతున్నదని ఈ భారాలకు వ్యతిరేకంగా ఈ నెల 30వ తేదీన వామపక్షాల ఆధ్వర్యంలో ఇచ్చిన పిలుపుమేరకు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద జరిగే ఆందోళన కార్యక్రమానికి ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం 2014 సంవత్సరం నుంచి ఇప్పటివరకు వినియోగించిన విద్యుత్తు మీద సుంకాల పేరుతో, సర్చార్జీల పేరుతో, ట్రూ అప్ చార్జీలు పేరుతో, వివిధ రకాలుగా మోసం చేస్తూ ప్రజలపై భారాలు వేస్తూ నెలనెలా బిల్లులు పెంచుకుంటూ ప్రజల వద్ద దోపిడీ చేస్తున్నరని విమర్శించారు. ఈ దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలందరూ కలిసి వచ్చి విద్యుత్ చార్జీల పెంపును వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

## జగనన్న సురక్షపై ఎంపీటీసీలకు, సర్పంచ్‌లకు టెలిగ్రామ్‌పై అవగాహన



బంగారుపాలెం, జూలై 23, మనం న్యూస్ : బంగారుపాలెం మండలంలోని స్థానిక ఎంపీడీవో కాలనీ ఆవరణంలో జగనన్న సురిష్ట వీడియో పై ఎంపిటీసీలకు సర్పంచ్లకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణములో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సం క్షేమ పథకాలతో పాటు గ్రామాల్లో అధికారులు సర్పంచులు ఎంపీ టీసీలు రాజకీయ నాయకులు పలువురు జూలై 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ప్రోగ్రామ్ లో తెలిపారు. అలాగే గ్రామాల్లో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు. రేషన్ కార్డు. ఇంటి పట్టా. భూమికి సంబంధించిన పట్టాలు. ఆరోగ్యశ్రీ. 108. 104 రైతు భరోసా. అమ్మ ఒడి.పలు సంక్షేమ పథకాలు ప్రజలకు అంత ఉందా లేదా అని అధికారులు గ్రామాల్లో వారి ఇంటి వద్దకు వెళ్లి అడిగి తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్క చేపిదముగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం ఇస్తున్న పథకాలు ప్రతి పేదవాడికి చేరే విధముగా చూడడమే అధికారుల ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపీటీసీలు సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రైతుకు తీవ్ర గాయాలు

- పరిస్థితి ఆందోళనకరం



మదనపల్లి క్రైమ్, జూన్ 23, మనం న్యూస్: రోడ్డు ప్రమాదంలో ఓ రైతు తీవ్రంగా గాయపడ్డ సంఘటన శుక్రవారం కురబలకోట మండలంలో జరిగింది. ఘటనకు సంబంధించి బాధితుని కుటుంబ సభ్యులు, ముదివేడు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని తెట్టు పంచాయతీ, దొమ్మన్న బావికి చెందిన రైతు శ్రీరాములు (56) ముదివేడు సమీపంలోని కడప క్రాస్ రోడ్డులో లీజుకు తీసిన అల్లనేరేడు పళ్ళను కోసుకుని రావడానికి బైక్ లో వెళ్ళాడు. పళ్ళను కోసుకుని తిరిగి ద్విచక్ర వాహనంలో స్వగ్రామానికి వస్తుండగా, మార్గమధ్యంలోని కడప క్రాస్ లో లారీ అడ్డు రావడంతో బైకు అదుపు తప్పి కింద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని 108 సిబ్బంది జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు అతనికి ప్రథమ చికిత్స అందించి అనం తరం అతని పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్ల సలహా మేరకు కు టుంబీకులు వెంటనే రుయా ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఘటనపై ముది వేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ




బంగారుపాల్యం, జూన్ 23, మనం న్యూస్: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బంగారుపాలెం మండలంలోని పదవీ బాధ్య తలు చేపట్టిన సబ్బు శుక్రవారం ఆయన ఇన్స్పెక్టర్ ఎం. రాం భూపాల్ పదవి బదులు చేపట్టారు. ఈ సందర్భంగా సబ్ ఇన్ స్పెక్టర్ మాట్లాడుతూ బంగారుపాలెం మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చైర్మన్ గాక ఏ సమస్య వచ్చి నా వెంటనే మేము మా సిబ్బంది తక్షణమే పరిష్కరించి ప్రజ లకు న్యాయం చేస్తామని అన్నారు. అలాగే రాజకీయ నాయకు లకు మీడియా మిత్రులకు అధికారులకు కలుపుకొని పోయి ఎల్లవేళలా సేవ చేస్తాననితెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలపై పోరుబాట పట్టిన వామపక్షాలు




శ్రీకాళహస్తి, జూన్ 23, మనం న్యూస్: పెరిగిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా ఈ నెల 24వ తేదీ నుంచి సిపిఎం, సిపిఐ నాయకులు పోరుబాట పట్టనున్నారు. ఈ మేరకు శ్రీకాళహస్తి పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో శుక్రవారం సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో 'కరెంటు బిల్లులతో జనానికి షాక్'అనే కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం సిపిఎం నియోజవర్గ ఇన్చార్జి అంగేరి పుల్లయ్య, సిపిఐ ఇన్చార్జి జనమాల గురవయ్య సంయుక్తంగా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి విద్యుత్ చార్జీల తగ్గింపు పై ప్రజలకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కేసారని విమర్శించారు. కార్పొరేట్లకు మేలు చేకూర్చేలా విద్యుత్ ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. తద్వారా మూడు రూపాయలకు కొనాల్సిన యూనిట్ ను రూ.10 నుంచి రూ.20 కొనుగోలు చేస్తూ కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని మండిపడ్డారు అసలు చార్జీల కంటే అసలు చార్జీలే అధికమైపోయాయని వాపోయారు. అసలు చార్జీలు ఐదు శాతం ఉండగా, కొసరు చార్జీలు 95 శాతం ఉండడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. సర్దుబాటు చార్జీల పేరుతో రూ.6వేల భారం మోపిన జగన్ ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజల గొంతు కోసేందుకు పూనుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా వామ పక్ష నాయకులు శనివారం నుంచి 30వ తేదీ వరకు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లాలని సూచించారు. ఈనెల 30న జరిగే విద్యుత్ సబ్ స్టేషన్ల ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గంధం మణి, పెనగడం గురవయ్య, శివ కుమార్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిడగల్లు శ్రీలక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న

● అనంతపురము ఎంపి తలారి రంగయ్య



మడకశిర, జూన్ 23, మనం న్యూస్ : అతిపురాతనమైన, ప్రసిద్ధి గాంచిన పావగడ తాలూకు నిడగల్లు క్షేత్రం కొండలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని శుక్రవారం అనంతపురము ఎంపి తలారి రంగయ్య దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అయన స్వామి వారికి ప్రత్యేక పూజలను జరిపించారు.మహా మంగళ హారతి తీర్థప్రసాదం స్వీకరించారు. ఆలయ మర్యాదలతో ఎంపికి ఘన సన్మానం చేసినట్లు ప్రధాన అర్చకులు హరీష్ స్వామి తెలిపారు.అనంతరం శ్రీ క్షేత్రం నిడగల్లు చరిత్ర విశేషాలు,స్వామి వారి మహిమలను అర్చకులు స్పష్టంగా వివరించారు. ఐతిహాసిక ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన నిడగల్లు క్షేత్రం అభివద్ధి,కొండలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివద్ధికి తమవంతు బాధ్యతగా కషి చేయాల్సిందిగా నిడగల్లు వాల్మీకి ఆశ్రమం పిఠాదిపతులు శ్రీ సంజయ్ కుమార్ ఎంపి తలారి రంగయ్యను కొరరారు. నిడగల్లు క్షేత్రం రోజు రోజుకు పర్యాటక కేంద్రంగా, పుణ్యక్షేత్రంగా పేరు ప్రతిష్టలు తెచ్చుకుంటున్న నేపథ్యంలో నిడగల్లు క్షేత్రం అభివద్ధికి కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరుతో పాటు ఎపి. కర్నాటక ప్రభుత్వాలుపై వత్తిడి పెంచి నిడగల్లు కొండకు బస్సు వసతులు కల్పించాల్సిందిగా పిఠాదిపతితో పాటు దేవాలయం ప్రధాన అర్చకులు హరిస్వామిలు విన్నవించారు.దింతో ఎంపి రంగయ్య సానుకూలంగా స్పందించడం హర్షించదగ్గ విషయమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రత్నగిరి క్షేత్రం దొర వంశస్తులు, పావగడ, చళ్ళకెర, మడకశిర, ఉరవకొండ, అనంతపురము, కల్యాణదుర్గం తదితర ప్రాంతాలకు చెందిన వాల్మీకి సంఘాల నాయకులు, తదితరులుపాల్గొన్నారు.

## కియా పరిశ్రమ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల శిక్షణా తరగతులు ప్రారంభం



పెనుకొండ, జూన్ 23, మనం న్యూస్ : కియా పరిశ్రమ ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలను ఆర్థిక అభివద్ధి, సాధికారతను పెంపొందించే విధంగా కుట్టు మిషన్ల శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని శుక్రవారం అమ్మవారి పల్లి వద్ద ప్రారంభించింది. ఈ సందర్భంగా కియా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని సామాజిక ఆర్థిక అంశాల దష్ట్యా, విలువైన టైలరింగ్ నైపుణ్యాలతో గ్రామీణ మహిళలను సన్నద్ధం చేసేందుకు సమగ్ర శిక్షణా కార్యక్రమం ప్రణాళిక చేయబడింది. టింబక్టు కలెక్టివ్ సహకారంతో, గ్రామీణ జీవనోపాధి పెంపుదలకు కషి చేస్తున్న ప్రఖ్యాత కఠినమైన ఎంపిక ప్రక్రియ ద్వారా అభ్యర్థులను గుర్తించి, 40 లక్షల పైబడి హెచ్చించి ఏడాది పొడవునా మూడు బ్యాచ్లుగా ఒక్కో బ్యాచ్ కి 75 మంది మహిళలు 90 రోజుల పాటు శిక్షణ అందిస్తున్నట్లు పొందుతారు. శిక్షణలో రోజుకు 350 రూపాయల స్టైఫండ్ అందించబడుతుంది. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వతంత్ర సంస్థలు ఏర్పరచుకునే అంతగా స్థాయికి ఎదగాలని కోరారు, ఈ కార్యక్రమంలో టింబక్ట్ ప్రతినిధులు బబ్లూ గంగూలీ, మేరీ వట్టమట్టం, కవిత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పాల్గొన్నారు, శిక్షణ మహిళలు పాల్గొన్నారు.

## ఏపీ ఎంఎస్ నందు మిగులు సీట్లు భర్తీకి ప్రవేశ పరీక్ష

● ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ స్వర్ణలత



చెన్నేకొత్తపల్లి, జూన్ 23, మనం న్యూస్ : స్థానిక మండల కేంద్రంలో ఉన్న ఏపీ మోడల్ (ఆదర్శ పాఠశాల, కళాశాల) స్కూల్ నందు 7, 8 ,9 తరగతులలో మిగులు సీట్లు భర్తీ కొరకు ప్రవేశ పరీక్ష పత్రిక ప్రకటన ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ స్వర్ణలత శుక్రవారం విడుదల చేశారు. అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మరియు ఆరవ తరగతి ప్రవేశాలు జరుగుతున్నవి ఈ విషయాన్ని గమనించగలరు అని తెలియజేశారు. ఏడవ తరగతి 21 సీట్లు, 8వ తరగతి 20 సీట్లు, 9 వ తరగతి 24 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఆసక్తి గల విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఏపీ మోడల్ స్కూల్ పాఠశాల నందు పేర్లు నమోదు చేసుకోవాలి 30 /6/2023 వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని ప్రిన్సిపల్ తెలియజేశారు.

# విద్యార్థులు సేవా గుణాన్ని అలవరచుకోవాలి - జెసీ కేతన్ గార్గ్

అనంతపురం, జూన్ 23, మనం న్యూస్ ప్రతినిధి : రెడ్ క్రాస్ వంటి అంతర్జాతీయ సంస్థలతో కలిసి సేవా కార్యక్రమాలు చేయు అవకాశం చాలా అరుదుగా వస్తుందని కనుక విద్యాసంస్థల్లోనే విద్యార్థులు సేవా గుణాన్ని అలవర్చుకొని రెడ్ క్రాస్ సమస్యను బలోపేతం చేయడానికి తోడ్పాటును అందించాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా జూనియర్, యూత్ రెడ్ క్రాస్ ఉన్నత స్థాయి సమావేశము నిర్వహించారు. సమావేశములో జిల్లాకు చెందిన వివిధ విద్యా శాఖధిపతులు, వారి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భముగా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని విద్యా సంస్థల విద్యార్థులు జూనియర్, యూత్ రెడ్ క్రాస్ విభాగములలో సభ్యత్వము తీసుకుని రెడ్ క్రాస్ చేసే సేవా కార్యక్రమములలో పాల్గొనాలన్నారు.విద్యార్థి దశ నుంచే సేవా గుణము, సేవా తత్వము అలవరచు కోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఒక ప్రణాళికా బద్దంగా తయారుచేసుకుని రెడ్ క్రాస్ ప్రతినిధులు, విద్యా విభాగాధిపతులు సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు.అలాగే జిల్లా విద్యా శాఖ, జిల్లా వత్తి విద్య శాఖ, ప్రాంతీయ తనిఖీ అధికారి, కష్ణ దేవరాయ యూనివర్సిటీ, జే.ఎన్. టీ.యు ఎ, ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలతో పాటు వారి పరిధి లోని అన్ని విద్యా సంస్థలను, జూనియర్, యూత్ రెడ్ క్రాస్ విభాగములలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రభుత్వ కాలేజీ, ఎస్ ఎస్ బి ఎన్ కాలేజీలను కూడా సభ్యత్వము తీసు



కోవలసిందిగా సూచించారు. ఈ విధముగా సభ్యులైన జూనియర్ యూత్ రెడ్ క్రాస్ సభ్యులచే వివిధ సేవా కార్యక్రమములు, పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. వచ్చే జులై, ఆగష్టు నెలలు మొక్కలు నాటటానికి అనువైన సమయాన్ని ఎంపిక చేసిన విద్యా సంస్థలలో ఈ కార్యక్రమము చేపట్టాలన్నారు. రెడ్ క్రాస్ ప్రతినిధులు మాట్లాడుతూ గత సంవత్సరం కలెక్టర్, జూనియర్,యూత్ రెడ్ క్రాస్ చైర్మన్ అయిన సంయుక్త కలెక్టరు ఆదేశములతో కేర్ ఇండియా సౌజన్యంతో అనంతపురము, కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గములలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ విద్య సంస్థలలో 39,624 మంది విద్యార్థులకు ఉచిత రక్త నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. చివరిగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన రక్త గ్రూప్ ఏదన్నది తెలుసుకోవాలన్నారు. అత్యవసర సమయములలో తోటి వారికీ ఉపయోగపడుతుందన్నారు. కావున రక్త నిర్ధారణ కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. అవసరమైతే జూనియర్ యూత్ రెడ్ క్రాస్ సభ్యత్వ రుసుమును ఈ కార్యక్రమాలకు వినియోగించ వచ్చన్నారు. అలాగే రక్త దానానికి అర్హత కలిగిన విద్యార్థులున్న విద్యాలయములు సంవత్సరానికి రెండు పర్యాయములు రక్తదానం చేయటానికి ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమునకు రెడ్ క్రాస్ ను నోడల్ ఏజెన్సీ గా పరిగణించమని సూచించారు. వివిధ విద్యాశాఖల అధిపతులు, తమ అంతర్గత సమీక్ష సమావేశములలో జూనియర్, యూత్ రెడ్ క్రాస్ సభ్యత్వాన్ని చేర్చి రెడ్ క్రాస్ ద్వారా ప్రధమ చికిత్స సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమములు చేపట్టాలని కోరారు. దీనిపై సమావేశమునకు హాజరయిన అన్ని విభాగముల ప్రతినిధులు స్పందిస్తూ వారి పరిధిలోని అన్ని విద్యా సంస్థలను సభ్యత్వం తీసుకునేలా సహకరిస్తామని తెలిపారు. సమావేశములో జిల్లా ఉప విద్యాశాఖాధికారిణి పద్మ ప్రియ, జిల్లా వత్తి విద్యా శాఖాధికారి వెంకటరామన్ నాయక్, ప్రాంతీయ తనిఖీ అధికారి సురేష్ బాబు, శ్రీ కష్ణ దేవరాయ విశ్వ విద్యాలయం, జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ, ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ, సుబీన్ డిగ్రీ, పీజీ కళాశాలల ప్రతినిధులు,రెడ్ క్రాస్ సంస్థ వైస్ చైర్మన్ డా.లక్ష్మణ ప్రసాద్, జిల్లా సెక్రటరీ హరిణి రెడ్డి, మోహన్ కష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కంకర సరఫరాను సక్రమంగా చేపట్టాలి : జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్



అనంతపురం, జూన్ 23, మనం న్యూస్ : జిల్లాలో జరుగుతున్న జగనన్న హౌసింగ్ ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి అవసరమైన మేరకు నాణ్యమైన కంకరను సరఫరా చేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని క్వారీ, కంకర యాజమాన్యాలతో అయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జె. సీ. మాట్లాడుతూ పేదల కోసం ప్రభుత్వం నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ కాలనీలలో అవసరమేరకు ఉన్న 20 యంయం, 12యం యం, 6 యం యం కంకరను రాయితీతో పాటు డస్టును సరఫరా చేసే క్రమంలో ఎలాంటి లోటుపాట్లు రానివ్వకుండా సకాలంలో సరఫరా చేయాలన్నారు. ఇదివరకు సరఫరా అయిన వాటికి బిల్లులను సత్వరమే చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయా యాజమాన్యాలు మాట్లాడుతూ తాము కట్టిన అడ్వాన్సు డెడ్ రెంట్ నుండి పర్మిట్ లు మంజూరు చేయాలని కోరారు.దీనిపై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ ఈ అంశంలో మైనింగ్ శాఖ వారు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో పాల్గొన్న రాయదుర్గం, తాడిపత్రి బొమ్మనహాల్, అనంతపురం గుత్తి, తదితర కంకర యాజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కషి చేస్తామని జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చారు. సమావేశంలో మైనింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశులు, ఏడి నాగయ్య, ఏడి విజిలెన్స్ విజయలక్ష్మి, అసిస్టెంట్ జియాలాజిస్ట్ రామకష్ణ ప్రసాద్, క్వారి, కంకర యాజమాన్యాల ప్రతినిధులు వెంకట నాయుడు, అశోక్, రాఘవేంద్ర, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి బస్సు యాత్రకు మాజీ ఎమ్మెల్యే ఈరన్నకు అవకాశం పట్ల హర్షం



మడకశిర, జూన్ 23, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపు మేరకు చేపట్టనున్న భవిష్యత్తుకు భరోసా గ్యారంటీ కార్డు బస్సు యాత్రలో శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా పర్యటించేందుకు మడకశిర మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్నకు పార్టీ అధిష్టానం అవకాశం కల్పించడంపట్ల మడకశిర నియోజకవర్గం టిడిపి శ్రేణులు తమ హర్షం వ్యక్తం చేసారు. మహానాడులో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన మిని మేనిఫెస్టో భవిష్యత్తుకు గ్యారంటీ కార్డు పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్య పర్చేదిశగా టిడిపి చేపట్టిన బస్సు చైతన్య యాత్రలో భాగంగా ఈరన్నను శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా పర్యటించాలని పార్టీ అధిష్టానం ఆదేశించడం మంచి శుభ పరిణామమేనని టిడిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తమ ఆనందం వ్యక్తం చేయడం విశేషం.

## టిడిపి చైతన్య రథం బస్సు యాత్రలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న

మడకశిర, జూన్ 23, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ చేపట్టిన చైతన్యరథం బస్సు యాత్ర ప్రారంభంలో భాగంగా కదిరిలో శుక్రవారం చేపట్టిన యాత్రలో మడకశిర మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జి మద్దనకుంట ఈరన్న పాల్గొన్నారు. టిడిపి మహానాడులో ప్రకటించిన మిని మేనిఫెస్టో భవిష్యత్తు కు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విసతంగా వివరించాలని పార్టీ అధిష్టానం 5జోన్ లుగా ఏర్పాటు చేసి ''చైతన్యరథం పేరిట చేపట్టిన బస్సు యాత్ర ఉమ్మడి అనంతపురము జిల్లాల్లోని కదిరి నుంచి శుక్రవారం ప్రారంభించిన విషయం తెల్సిందే. బస్సు యాత్ర విరామం సమయంలో ఉమ్మడి అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలకు చెందిన ముఖ్యనాయకులతో ఈరన్న కలసి మనసువిప్పి మాట్లాడుకుంటూ ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునిత,మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్య



దర్శి సవితమ్మ,హిందూపురం మాజీ ఎంపి నిమ్మలక్రిష్టప్ప,ధర్మవరం ఇంచార్జి పరిటాల శ్రీరాం,సింగనమల ఇంచార్జి బండారు శ్రావణి,శ్రీసత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికాలక్ష్మినారాయణ,తది తరులు,కడప,కర్నూల్ జిల్లాకు చెందిన ముఖ్యనాయకులు ఉన్నారు.

## నిబంధనలు పాటించకపోతే చర్యలే : ఎస్ఐ



చిలమత్తూరు, జూన్ 23, మనం న్యూస్ : మండలంలోని ప్రయివేట్ స్కూల్స్ బస్సు యజమానులు నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఎస్ఐ శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్ లో బస్సు డ్రైవర్లకు, అసిస్టెంట్లకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు ఇచ్చారు. విద్యార్థులను స్కూల్స్ కి తీసుకొచ్చేటప్పుడు, ఇంటికి తీసుకెళ్ళేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి బస్ కీ హెల్పర్ గానీ, అసిస్టెంట్ గానీ కచ్చితంగా ఉండాలన్నారు. బస్సుల ఫిట్నెస్ ను నిరంతరం చూసుకోవాలని తెలిపారు. రూల్స్ పాటించకపోతే తీవ్ర చర్యలుంటాయని హెచ్చరించారు.

# రాయితీ వేరుశనగ విత్తనాలు పంపిణీ

రాప్తాడు, జూన్ 23, మనం న్యూస్ : రాప్తాడు మండలంలోని రైతులకు రాయితీ వేరుశనగ విత్తన కాయలను జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరి హాజరై పంపిణీ చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఉమా మహేశ్వరి మాట్లాడుతూ రైతులు పంటల సాగులో పెట్టుబడులు తగ్గించుకొని లాభసాటి వ్యవసాయం చేయాలన్నారు.ప్రభుత్వం మంజూరు చేసే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గొల్లపల్లి గ్రామంలో మట్టి నమూనా పరీక్షలకు సంబంధించి మట్టి నమూనా సేకరణ విధానాన్ని పొలమునకు వెళ్లి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాప్తాడు మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర ప్రసాద్, ఏఈఓ రంజిత, వి.ఎ.ఎ శ్రీనివాసులు గొల్లపల్లి ఆర్ బి కే వి.ఎ.ఎ గౌస్ బాషా, గంగరాజు, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.



## టెన్త్ టాపర్లను సన్మానించిన కేజీబీవీ ప్రిన్సిపల్



గార్లదిన్నె, జూన్ 23, మనం న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని కేజీబీవి పాఠశాలలో టెన్త్ క్లాస్లో మంచి ఉత్తీర్ణత సాధించిన విధ్యార్థులను శుక్రవారం ప్రిన్సిపాల్ గీతారాణి ఘనంగా సన్మానం చేశారు. జగనన్న ఆణిముత్యాలలో భాగంగా మొదటి స్థానం సాధించిన ఓంటెద్దు ఐశ్వర్యను మెడల్ తో సన్మానించడంతో పాటు 3వేల నగదు అందించడం జరిగింది.రెండవ స్థానం సాధించిన ఆకులేడు చిన్నయ్య, చరిష్మాను మెడల్ తో సన్మానించడంతో పాటు 2వేల నగదు అందించడం జరిగింది. మూడవ స్థానం సాధించిన సలకంచెరువు పార్నపల్లి పవిత్రను మెడల్ తో సన్మానించడంతో పాటు వెయ్యి రూపాయల నగదును అందించారు.

## మైసూరు తెలుగు-కన్నడ కవితా గోష్టికి యువకవి చంద్రశేఖర్



హిందూపురం రూరల్, జూన్ 23, మనం న్యూస్ : శ్రీశ్రీ కళావేదిక కర్ణాటక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన మైసూ రులో జరగనున్న తెలుగు కన్నడ కవితా గోష్టికి సత్య సాయి జిల్లా హిందూపురం వాసి ప్రైవేటు ఉపాధ్యాయుడు, యువ కవి పి.చంద్రశేఖర్ ఎంపికయ్యారు. ఈ మేరకు అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ ఒక లేఖలో చంద్రశేఖర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో ఎంపిక చేసినందుకు తాను సంస్థ సేవకు పునరంకితం అవుతానని తెలియజేశారు. ఈయన ఎంపిక పట్ల ఉపాధ్యాయులు, కవు లు, కళాకారులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## నిత్య అన్నదాన పథకానికి విరాళాలు ఇవ్వండి

● ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి

చంద్రగిరి ,జూన్ 23, మనం న్యూస్ : చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ సన్నిధిలో అన్నదానం చేయటం మహా ప్రసాదం అని ఆలయ కమిటీ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిత్య అన్నదాన పథకానికి విరాళాలు ఇవ్వండని భక్తులను కోరారు. అమ్మవారికి సుప్రభాత సేవతో మేల్కొలిపి, ప్రత్యేక పూజలు చేశారు. రాహుకాలం సమయంలో పంచ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులందరికీ చంద్రగిరి, కొత్త పేట పోలీస్ స్టేషన్కి ఎదురుగా ఉన్న రాఘవేంద్ర స్వీట్స్ అండ్ బేకరీ




యాజమాన్యం బోడి రెడ్డి మేనక ,బోడి రెడ్డి ఈశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ గావించారు. ఉభయ దాతలైన వీరు అమ్మవారికి పట్టుబట్టలు పూజా ద్రవ్యాలు ఊరేగింపుగా తీసుకొని వచ్చారు ఆలయ కమిటీ సిబ్బంది అర్చకులు ఉభయ దాతలను సాధరంగా ఆహ్వానించి, అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఉభయ దాతలు తమ శక్తి కొలది అమ్మవారి భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేయగలిగామని చెప్పారు. అమ్మవారి భక్తులకు సేవ చేసే భాగ్యం కలగటం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమకు ఈ అవకాశం కల్పించిన ఆలయ కమిటీకి కృతజ్ఞతలు తెలుపుతున్నా మన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు యారాశి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆలయంలో నిర్వహించ నున్న నిత్య అన్నదాన పథకానికి భక్తులు పెద్ద మనసుతో విరాళాలు అందించాలని కోరారు. అదేవిధంగా ఆలయ జీర్ణోద్దారణ పనులలో పాలుపంచు కోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కార్యనిర్వహణాధికారి పుట్ట రామ కృష్ణారెడ్డి, సిబ్బంది ,అర్చకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందించాలి

- జగనన్న సురక్ష అనే నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే
- జగనన్న సురక్ష ముఖ్య ఉద్దేశ్యం : జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



కర్నూలు సిటీ, జూన్ 23, మనం న్యూస్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడంలో అర్హులైన ఏ ఒక్క లబ్ధిదారుడు కూడా మిగిలి పోకూడదనే ఉద్దేశంతో జగనన్న సురక్ష అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జగనన్న సురక్ష అనే కార్యక్రమాన్ని తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా జిల్లా కలెక్టర్ డా.జి.సజన, కర్నూలు పార్లమెంటు సభ్యులు డా.సంజీవ్ కుమార్, కోడుమూరు శాసన సభ్యులు డా.జె.సుధాకర్ తదితరులు కలెక్టరేట్ నుండి వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల లబ్ధి అందరికీ పూర్తి స్థాయిలో పొందాలనే దఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న సురక్ష పథకం అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఇంటింటినీ సందర్శించి, అర్హులై ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వాటికి లబ్ధి చేకూర్చడం, సర్టిఫికేట్‌లు ఏవైనా అవసరం ఉంటే వాటిని ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వివిధ రకాల సరిఫికెట్లు (జనన మరణ, పంట సాగు కార్డులు, ఆదాయ, కుల, రేషన్ కార్డ్స్ విభజన, కొత్త రేషన్ కార్డులు, ఆధార్ కార్డులో మార్పులు, ఆధార్ కార్డు బ్యాంకు అనుసంధానం) తదితర వాటిని పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ 11 రకాల సేవలు పొందడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సి అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మొదటగా జూన్ 24వ తేది నుంచి వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి లబ్ధిపొందని లబ్ధిదారుల వివరాలను తీసుకొని సచివాలయానికి వెళ్లి తగిన పత్రాలను సమర్పించి, అందుకు తగిన సర్వీసు రిక్వెస్ట్ నంబర్ తీసుకొని వచ్చి సంబంధిత లబ్ధిదారునికి సదరు టోకెన్ నంబర్ అందించి ఏ రోజున క్యాంపు నిర్వహిస్తారో తదితర వివరాలను వారికి తెలిపి ఆ రోజున క్యాంపు వరకు వారిని తీసుకొని వెళ్లి వారి సమస్యను పరిష్కరించేలా చూస్తారన్నారు. సదరు రోజుల్లో మండల స్థాయి సిబ్బంది రోజంతా సచివాలయంలో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తారన్నారు. జూలై 1 నుంచి ప్రతి మండల స్థాయిలో జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించి లబ్ధిదారులకు ఉన్న సమస్యకు పరిష్కారం చూపడమే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అందుకు అనుగుణంగా అధికారులంతా కషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ నాగేశ్వర రావు, జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి, పత్తికొండ ఆర్డీఓ మోహన్ దాస్, సిపిఓ అప్పలకొండ, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యాసంస్థలను నిర్వీర్యం చేసే జీవోలు రద్దు చేయాలి

- ఫీజు ఎక్కడ కంస(జగన్) మామ పోస్టర్ రిలీజ్ చేసిన టీఎన్ఎస్ఎఫ్



గోనెగండ్ల, జూన్ 23, (మనం న్యూస్) : విద్యా వ్యవస్థను సర్వ నాశనం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అసమర్థ, అనాలోచిత నిర్ణయాల వల్ల యావత్ ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థులందరూ తమ విద్యను కొనసాగించలేక తమ ఫీజులు కట్టుకోలేక ఎన్నో ఇబ్బందులు ఎదురుకుంటూ, మధ్యలో విద్యకు దూరం అవుతున్న కూడా కాస్తైనా కనికరం లేకుండా చేస్తున్నందున, ఫీజు ఎక్కడ కంస మామ అనే వాల్ పోస్టర్లను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్మిగనూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డా. బివి జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు గోనెగండ్ల మండల కేంద్రం లోని టిడిపి కార్యాలయంలో కన్వీనర్ నజీర్ సాహెబ్, గోనెగండ్ల మండల టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బొగ్గ రమేష్ నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో విడుదల చెయ్యడం జరిగింది. జీఓ 51, 52 ద్వారా ఎయిడెడ్ విద్యా సంస్థలు నిర్వీర్యం చేసే జీఓ లు వెనక్కి తీసుకోవాలనీ, జీఓ 71ను రద్దు చేసి పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనీ,పెండింగ్ లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు వెంటనే చెల్లించాలనీ, అమ్మ ఒడి ద్వారా అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థికీ అందించాలని, అలాగే, హాస్టల్ లో వసతులు సొంత భవనాలు, మెస్ అండ్ కాస్మెటిక్ చార్జెస్ ను వెంటనే ఇవ్వాలనీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోనెగండ్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుపతయ్య నాయుడు,పూజారి చంద్రశేఖర్, రమేష్ నాయుడు,అచ్చుగట్ల ఫక్రుద్దీన్, కొత్తింటి ఫక్రుద్దీన్, డాక్టర్ మిన్నల్లా, యస్ ఎన్ మాబువలి, సందీప్ నాయుడు పెద్ద మరివీడు నాగరాజు, రాంపురం రఫీక్, మునిస్వామి, మండల టిఎన్ఎస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ



కోసిగి, జూన్ 23, (మనం న్యూస్) : అంగన్వాడీ కేంద్రాల ద్వారా వైయస్సార్ సంపూర్ణ పోషణ కింద గర్భిణీలకు, బాలింతలకు పిల్లలందరికీ కోసిగి మండల ఇంచార్జీ మురళీ మోహన్ రెడ్డి పౌష్టికాహారం అందివ్వాలని సూచించారు. ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం కోసిగి మండల పరిధిలోని పెద్ద బొంపల్లి అంగన్వాడీ కేంద్రాన్ని కోసిగి మండల ఇంచార్జీ మురళీ మోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఆయన అంగన్వాడీ కేంద్రంలో సరైన ఆహారం అందిస్తున్నారా., లేదా, అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్త కేశమ్మ రికార్డులను మురళీరెడ్డి పరిశీలించారు. సి.యం జగనన్న ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అందరికీ వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం అందివ్వాలని, సమయపాలన పాటివ్వాలని సూచించారు.ఈకార్యక్రమంలో గ్రామ నాయకులు గట్టు భీమయ్య,చిన్న బొంపల్లి ఉసేని, లక్ష్మిరెడ్డి, అంజినయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

జూపాడుబంగ్లా, జూన్ 23, (మనం న్యూస్) : జూపాడు బంగ్లా మండలంలోని తరిగోపుల గ్రామంలో గ్రామ సర్పంచ్ బోయ లక్ష్మమ్మ ఆధ్వర్యంలో కర్నూలు శాంతిరాం వైద్యశాల డాక్టర్లు శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు గ్రామంలోని 208 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించి మందులు పంపిణీ చేశారు కంటి చూపు సమస్య అధికంగా ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని వైద్యులు తెలిపారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు తరిగోపుల గ్రామస్తులు వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి అధికారంలోకి రావాలి

- రాష్ట్రం విడిపోయి అప్పులతో కొట్టుమిట్టాడుతున్న
- పట్టించుకో లేని ముఖ్యమంత్రి జగన్

– జె తిరుపాల్ బాబు



కల్లూరు, జూన్ 23, (మనం న్యూస్) :రాష్ట్రం అభివద్ధి చెందాలంటే వైసిపి పాలనను అంతం చేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెస్తే తప్ప రాష్ట్రం బాగుపడుతుందని తెలుగుదేశం పార్టీరాష్ట్రం బీసీ సెల్ ఉపాధ్యక్షులు జై తిరుపాల్ బాబు పిలుపునిచ్చారు.రాష్ట్రములో వైసిపి జగన్రెడ్డి పాలనలో పేద మధ్య తరగతి కుటుంబలు నిత్యావసర సరుకులు పెరగడం వల్ల కొని తినలేని పరిస్థితుల్లో ఇబ్బందులు ఎదురుకుంటూ పెరిగిన కరెంటు బిల్లులు, డీజిల్, పెట్రోల్ రేట్లు పెరగడం వల్ల ఆర్.టి.సి చార్జీలు పెరిగాయాని పేద, మధ్య తరగతి కుటుంబలు మూడు పూటలా కడుపు నిండ తినలేని పరిస్థితుల్లోకి ఈ వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిందని అయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు కోడుమూరు నియోజకవర్గంలోని గూడూరు గ్రామంలో టిడిపి వడ్డెర సాధికార కమిటి జిల్లా కార్యవర్గ సభ్యులు జరపాటి రాముడు ఆధ్వర్యంలో శుక్రవారం. ఉదయం వడ్డెర్ల పోరుబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అతిదిగ వడ్డెర సంఘం రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు జె తిరుపాల్ బాబు హాజరయ్యారు. అనంతరం అయన మా ట్లాడుతూ రాష్ట్రము విడిపోయి ఆర్థిక ఇబ్బందులు వున్నప్పటికి ఉద్యో గు లకు ప్రతి నెలసమ యానికి జీతాలు చెల్లిం చిన ఘన త మన టిడిపి పార్టీదే అన్నారు బిసి సబ్ ప్లాన్ ప్రవేశపెట్టి బిసి కోర్పొరేషన్లకు కోట్ల రూపాయలు విడుదల చేసి ఆదరణ పతకం ద్వారా బిసి కులాలకు పని ము ట్లు ఇచ్చి వారికి ఆర్థికంగ ఆదు కున్న చరిత్ర మన ప్రియతమ టిడి పి పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కు దక్కు తుందని అయన పరిపాలనలో రాష్ట్రము సుభిక్షంగ ఉందని పెదా వర్గాల ప్రజలు ముడుపుట్లా కడుపునిండా తిన్నారాని, వారి పిల్లలను ఫీజ్ రియాంబర్స్ మెంట్ ద్వారా పెద్ద పెద్ద చదువులు చదివించి సాఫ్ట్వేర్ ఉద్యో గాలు చేసి లక్షల రూపాయలు జీతాలు తీసుకోని యువత ఆనందంగగ డిపారని, కాని వైసిపి పాలన వచ్చిన తర్వాత ఈ రాష్టనికి జగన్ అనే శనిశ్వరుడు సీఎం అయిన. తర్వాత రాష్ట్రము ఆర్థిక ఇబ్బందులతో కొట్టు మిట్టాడుతుందని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేయటమే కాక యువతకు జాబ్ క్యాలెండర్ వదల లేదని వాలింటర్ ఉద్యోగాలు ఇచ్చనని గొప్పలు చెబుతున్న రని అయిదు వెల రూపాయల జీతంతో వాళ్ళ కుటుంబలను ఎట్ల నెట్టుకు రావాలని ఆయన వైసిపి ప్రభుత్వన్ని ప్రశ్నించారు. ఈ దు ర్మార్గమయిన వైసిపి పాలనను ఇంటికి సాగానంపి టిడిపిని అధికారంలోకి తెచ్చుకుంటేనే బడుగు బలహీన వర్గాలు బాగుపడతారు, యువత, మహి ళలు, విద్యార్థులు అందరు బాగుపడాలంటే మనందరం టిడిపికి ఓటు వే సి మన ముఖ్యమంత్రిగ చంద్రబాబు నాయుడు ను చేసుకుంటే తప్ప మ న జీవితాలు బాగుపడవన్నారు అందుకు అందరు టిడిపికి ఓటు వేయా లని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ టి డిపి వడ్డెర కన్వీనర్ జె. వెంకట వాసు,వడ్డే హనుమంతు, వడ్డే రాముడు, వడ్డే మాదవి, వడ్డే లక్ష్మన్న, వడ్డే అంజి, వడ్డే వెంకటేష్, వడ్డేర కుల సంగీ యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## రేపు జరిగే ఫ్యాప్టో జిల్లా సదస్సును జయప్రదం చేయండి



గడివేముల, జూన్ 23, (మనం న్యూస్) : ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 25వ తేదీన ఫ్యాప్టో ఆధ్వర్యంలో కర్నూలు నగరం నందు జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ లో జరిగే ఫ్యాప్టో ఉ మ్మడి జిల్లాల ఉద్యమ సదస్సును జయప్రదం చేయాలని ఫ్యాప్టో నాయకులు, ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నగిరి. శ్రీనివాసులు ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్యాప్టో నాయకులు ఉద్యమ సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు నగిరి. శ్రీనివాసులు మాట్లాడుతూ కాంట్రిబ్యూషన్ లేని పాత పెన్షన్ విధానం కొరకు పోరాటాలు చేస్తుంటే రాష్ట్ర మంత్రిమండలి గ్యారెంటెడ్ పెన్షన్ స్కీమ్ (జిపిఎస్) అనే కొత్త పథకానికి ఆమోదం తెలిపిందని ,ఈ పథకం వల్ల ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు సా మాజిక భద్రత లేదని, సిపిఎస్ కు మరొక రూపమే జిపిఎస్ అని ఆయన అన్నారు. సామాజిక భద్రతను ఇచ్చే పాత పెన్షన్ విధానానికి ఏ పథకము ప్రత్యామ్నాయము కాదని ఆయన పేర్కొన్నారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, పర్యవేక్షణ పేరుతో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ఉపాధ్యాయులను, క్షేత్రస్థాయి అధికారులను చులకన చేసి మాట్లాడడం వంటి మానసిక వేధింపులకు గురి చేయడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ప్రాథమిక పాఠశాల వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న జీవో నెంబర్ 117 ను తక్షణమే రద్దు చేయాలని, పదోన్నతులను రెగ్యులర్ పాతిపదికన ఇవ్వాలని, బోధనేతర పనులు, నాడు – నేడు పనుల నుండి ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను మినహాయించి వారిని కేవలం బోధనకే పరిమితం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పిఆర్సి మరియు డిఏ బకాయిలను అలాగే సరెండర్ బి ల్లులను, ప్రావిడెంట్ ఫండ్ లోన్లను తక్షణమే చెల్లించాలని ఆయన రాష్ట్రం ప్రభుత్వాన్ని కోరారు. చట్టబద్ధమైన 12వ పిఆర్సిని వెంటనే నియమించా లని ఆయన డిమాండ్ చేశారు. పై సమస్యల సాధనకు ఫ్యాప్టో జరుప తలపెట్టిన విద్యా సదస్సును విజయవంతం చేయాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు డి.దస్తగి రమ్మ, ఫ్యాప్టో నాయకులు జి.శ్రీరాములు, మల్లికార్జునయ్య, ప్రతాపరెడ్డి, కోమలమ్మ, కవిత బాలస్వామి, హరిత, అబ్దుల్ అ హ్మద్ తది తరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆణిముత్యాల పంపిణీ



వెల్దుర్తి, జూన్ 23, (మనం న్యూస్) : స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయం (కేజీబీవీ)లో ఇంటర్లో టాపర్లుగా నిలిచిన, విద్యార్థినిలకు జగనన్న ఆణిముత్యాల పంపిణీ శుక్రవారం జరిగింది. ప్రిన్సిపల్/ఎస్ఓ, షాకీరాబేగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా హాజరైన, ఎంపీటీసీ/వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి, జెడ్పీటీసీ సుంకన్న, సర్పంచ్ శైలజ, పట్టణ కన్వీనర్ వెంకట్నాయుడు తమ చేతులమీదుగా ఇంటర్ ఎంపీసీ ఫస్టియర్లో 539, మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన ఇరువురు విద్యార్థినులు బెస్త అనిత, గాయత్రిలకు, 498 మార్కులతో రెండవ స్థానంలో ఆకాంక్షకు, 480 మార్కులతో మూడవ స్థానంలో నిలిచిన ఆర్. అనితకు నగదు బహుమతి, మెడల్స్, ప్రశంసా పత్రం అందించారు. అనంతరం 6నుంచి 10వ, తరగతి విద్యార్థులకు జగనన్న విద్యా కానుక అందించారు. అంతకుముందు అతిథులు కేజీబీవీలో, ''సెకండ్ ఫేస్ మనబడి నాడు–నేడు క్రింద రూ.12లక్షలతో నిర్మించిన డైనింగ్ హాలుప్రారంభించారు. రవిరెడ్డి. ప్రిన్సిపల్ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి విద్య, వైద్యానికిఅత్యంత ప్రాముఖ్యత ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యాలయం లెక్చరర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థినుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ విద్యా సంస్థలను సీజ్ చేయాలి



ఓర్వకల్లు, జూన్ 23, (మనం న్యూస్) : ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ, ధనార్జనే ధ్యేయంగా విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్న ప్రైవేటు కార్పొరేటర్ విద్యాసంస్థలను వెంటనే సీజ్ చేయాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి రమేష్, ఆర్విఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్, నవ్యాంధ్ర విద్యార్థి జేఏసీ రాష్ట్రం అధ్యక్షులు అయ్యస్వామి, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ కుమార్ డిమాండ్ చేశారు. అధిక ఫీజుల విషయంలో భాగంగా విద్యార్థి యువజన సంఘాల ఆధ్వ ర్యం లో శుక్రవారం మండల కేంద్రంలోని బాలభారతి పాఠశాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మం డలంలోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఏకంగా పాఠశాలల ఆవరణంలోనే దుకాణాలు పెట్టి టై, బెల్టు, షూ, యూనిఫామ్, పుస్తకాలు, ఇతర సామాగ్రిని అధిక ధరలకు అమ్ముతున్నారని, వీటిని తమ వద్ద కొనకపోతే పాఠశాలలో సీట్లు ఇవ్వమని యాజమాన్యాలు బెదిరింపులకు పాల్పడుతున్నాయన్నారు. ఇవి విద్యాలయాలా లేక కిరాణం దుకాణాలా అని విద్యాశాఖ అధికారులను వారు ప్రశ్నించారు. అదేవిధంగా మరికొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు రేకుల షెడ్లలో తరగతులు నిర్వహిస్తూ అన్ని వసతులు లేకపోయినా ఉన్నట్లు కరపత్రాలు ముద్రించి అక్రమంగా అడ్మిషన్లు ఇచ్చి విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. విద్యాశాఖ అధికారులు స్పందించి ఇటువంటి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో డీఈఓ కార్యాలయం ముటడిస్తామని హెచ్చరించారు. అలాగే మండలంలోని అన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని ఎంఈఓ సునందను కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్యు జిల్లా అధ్యక్షుడు శరత్, బాలకష్ణ నాయక్, అస్లాం భాష, అనిల్ పాల్గొన్నారు.

## పేద పిల్లలకు విద్యను అందని ద్రాక్షగా చేస్తున్న కార్పోరేట్ పాఠశాలలు



ఆదోని, జూన్ 23, మనం న్యూస్ : ఆదోనిలోనే తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ ఎమ్మార్వో రజనీకాంత్ రెడ్డికి రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ (ఆర్ఏవిఎఫ్) ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కష్ణ కాజా మాట్లాడుతూ పట్టణంలోని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు విద్యను అందని ద్రాక్షగా మార్చాయని అలాగే ఒలంపియాడ్, ఈ టెక్నో, ఈ చాంప్ ఈ కిడ్, ఏసీ క్యాంపస్లో పేర్లతో విద్యార్థి తల్లిదండ్రులను పీల్చి తిప్పి చేస్తున్నారని బుక్స్ బట్టలు బూట్లు స్కూల్‌లోనే అమ్ముతూ కోట్ల రూపాయల జీరో వ్యాపారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి పాఠశాలలో 25% ఉచిత సీట్లు కేటాయించాలని అలాగే ప్రతి పాఠశాలలో ఫీజులబోర్డు ఏర్పాటు చేసే మౌలిక వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు సుభాను వీరేషు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని నారాయణ విద్యాసంస్థలు గుర్తింపు రద్దు చేయాలి

- ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి ఏ.నాగరాజు డిమాండ్




కర్నూలు టౌన్, జూన్ 23, మనం న్యూస్ : కర్నూల్ నగరం లోని నారాయణ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి పాఠశాల ఆవరణలో బుక్స్ యూనిఫామ్ అమ్ముతూ నిబంధనలను ఉల్లంఘించిన నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆలిండియా స్టూడెంట్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) ఆధ్వర్యంలో వెంకటరమణ కాలనీలో ఉన్న నారాయణ పాఠశాలలో స్టోర్ రూమ్ లో ఉన్న బుక్స్ ని బయటకు తీసుకొచ్చి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఏ.నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నారాయణ విద్యాసంస్థలు తల్లిదండ్రుల అమాయకత్వాన్ని సొమ్ము చేసుకొనే విధంగా టెస్ట్ బుక్స్ కాకుండా నోటుబుక్స్ యూనిఫామ్ పేరుతో వేలకు వేల రూపాయలు తల్లిదండ్రుల నుంచి దోచుకుం టున్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే అధిక స్థాయిలో ఫీజులు వసూలు చేస్తూ ఫీజుల దోపిడీకి రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం చుట్టారని అందువల్ల రాష్ట్రవ్యాప్తంగా నారాయణ విద్యాసంస్థలపై అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రానున్న కాలంలో అధికారులపై కూడా ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి నాగార్జున నగర అధ్యక్షులు పెద్దయ్య నాయకులు సాయి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహానందిలో కర్నాటక హైకోర్టు జడ్జి పూజలు



మహానంది, జూన్ 23, మనం న్యూస్ : మహానందీశ్వరుని సన్నిధిలో కర్నా టక హైకోర్టు జడ్జి బసవరాజు కుటుంబ సమేతంగా పూజలు నిర్వ హించారు. శుక్రవారం స్వామివార్ల దర్శనార్థమై వచ్చిన వారికి ఆలయము మండపం వద్ద దేవస్థానం ఈఓ చంద్ర శేఖర్ రెడ్డి స్వాగతం పలికారు. అ నంతరం శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీ శ్వర స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో శాలువాతో సన్మానించి స్వామివార్ల ప్రసాదాలను అందజేశారు. వారివెంట సూపర్డెంట్ వెంకటేశ్వర్లు వున్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్

కర్నూలు టౌన్, జూన్ 23, మనం న్యూస్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన పేర్కొన్నారు. శుక్రవారం ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంని, రైతు భరోసా కేంద్రాలను, గ్రామ సచివాలయాలను, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, పాణ్యం శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ లతో కలసి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సజన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈరోజు హుస్సేనాపురం గ్రామంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించుట కొరకు ఆరోగ్య వైద్య మరియు కుటుంబ సంక్షేమ నిధులు 185.75 లక్షల రూపాయల వ్యాయం తో నాడు నేడు ద్వార పది పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ప్రారంభించుకున్నామన్నారు. గ్రామాలలోని రైతులకు మెరుగైన సేవలు అందించుట కొరకు మన రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందని అందులో భాగంగానే ఈరోజు హుసేనాపురం గ్రామంలో యంజిఎన్ఆర్ఇజియస్ నిధుల ద్వారా ఒక్కొక్క రైతు భరోసా కేంద్రాని 21.80 లక్షల రూపాయల వ్యయంతో, రెండు రైతు భరోసా కేంద్రాలను ఈరోజు ప్రారంభించు కున్నాము అని అన్నారు. ఇదే గ్రామంలో ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు అందించుట కొరకు ఏర్పాటుచేసిన గ్రామ సచివాలయాలను.యంజిఎన్ఆర్ఇజియస్ నిధుల ద్వారా 35 లక్షల రూపాయల వ్యయంతో గ్రామ సచివాలయం -1 ను, 40 లక్షల రూపాయల వ్యయంతో గ్రామ సచివాలయం -2 ను ప్రారంభించుకున్నామని అన్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని, సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని, రైతు భరోసా కేంద్రాల్లోని వ్యవసాయ శాఖకు సంబంధించి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇస్తూ మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం మన ముఖ్యమంత్రి దేశంలోనే ఎక్కడ లేని విధంగా సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రజల ఇంటిముంగిటికే వెళ్లి సేవలందిస్తున్నారని అన్నారు, ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన సచివాలయాల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నారని ప్రవేశపెట్టిన పథకాలను కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. హుస్సేనాపురంలో పది పడకల ఆరోగ్య కేంద్రాన్నిప్రారంభించుకు న్నామని ఈ ఆస్పత్రి చుట్టుముట్టు గ్రామాల ప్రజలకు కూడా ఎంతో ఉపయోగపడుతుందన్నారు, రైతు భరోసా కేంద్రాలను కూడా ఈ గ్రామంలో రెండిటిని ప్రారంభించుకున్నామని ఈ కేంద్రాల ద్వారా రైతులకు రసాయనిక ఎరువులు, విత్తనాలు, నాణ్యతతో కూడినవి తక్కువ ధరకే ప్రభుత్వం నేరుగా రైతులకు అందిస్తుంది అన్నారు. ఈరోజు హుస్సేనాపురం గ్రామంలో రెండు సచివాలయాల ను ప్రారంభించుకున్నామని వీటి ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుంది అన్నారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ కర్నూలు వారు డబ్ల్యూడిసి ప్రధాన మంత్రి కషి సించాయి యోజన 2.0 ద్వారా వాటర్ షెడ్ పథకం క్రింద ఉత్పాదక పెంపుదల కార్యక్రమ నిధుల ద్వారా వ్యవసాయ పరికరాలను కలెక్టర్ ప్రజా ప్రతినిధులు రైతులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి చైర్మన్ బి మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, డియం. హెచ్ఓ డాక్టర్ రామగిడ్డయ్య, జిల్లా వ్యవసాయ అధికారిని పిఎల్ వరలక్ష్మి,డ్వామా పిడి అమరనాథ్ రెడ్డి, స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో, రహదారులు, భవనాల శాఖ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.





## హ్యాండ్ బాల్ విజేత శరీన్ నగర్ జట్టు

- ఘనంగా ప్రపంచ హ్యాండ్ బాల్ దినోత్సవం




కర్నూలు సిటీ, జూన్ 23, మనం న్యూస్ : ప్రపంచ హ్యాండ్ బాల్ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పురుషుల హ్యాండ్ బాల్ పోటీల్లో శరీన్, నగర్ జట్టు మొదటి స్థానం సంపాదించగా, రెండవ స్థానము కల్లూరు జట్టుకు దక్కింది. శుక్రవారం స్థానిక బి. క్యాంపు క్రీడా మైదానంలో ప్రపంచ హ్యాండ్ బాల్ దినోత్సవాన్ని హ్యాండ్ బాల్ క్రీడాకారులు ఘనంగా జరుపుకున్నారు. క్రీడా సంఘ నేత గుడిపల్లి సురేందర్, ఆంధ్రప్రదేశ్ హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు కలసి క్రీడాకారుల సమక్షంలో భారీ కేకును కట్ చేసి క్రీడాకారులకు పంచారు. కర్నూలు జిల్లాకు హ్యాండ్ బాల్ క్రీడాలో గతం ఎంతో ఘన కీర్తి ఉందని తిరిగి అదేవిధంగా కొనసాగించాలన్నారు. అనంతరం హ్యాండ్ బాల్ పోటీలు నిర్వహించారు పోటీల్లో నాలుగు జట్లు పాల్గొన్నాయి. విజేతలకు గుడిపల్లి సురేందర్, సర్జి మెడ్ డీలర్ సాయి రోహిత్ నగదు బహుమతులను అందజేశారు. ముగింపు కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు పాల్గొని విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్బరీ కార్యదర్శి నాగరత్నమయ్య నెట్ బాల్ కార్యదర్శి వంశి సైకిల్ పోలో అధ్యక్షులు రామచంద్ర, హ్యాండ్ బాల్ సంఘం కార్యదర్శి సువర్ణ, షూటింగ్ బాల్ కార్యదర్శి ప్రభాకర్ తో పాటు సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు దుకాణాలు ఆకస్మిక తనిఖీ

- ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు అమ్మితే లైసెన్సులు రద్దు చేస్తాం
- వ్యవసాయ అధికారి రాజేష్



ప్యాపిలి, జూన్ 23, మనం న్యూస్ : నంద్యాల జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు ప్యాపిలి మండలంలోని విత్తనాలు, ఎరువుల దుకాణాలు మండల వ్యవసాయ అధికారి ఏ.రాజేష్, సహాయ వ్యవసాయ సంచాలకులు ఆత్మ కూర్ బి.ఆంజనేయ తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీలో భాగంగా విత్తనాలు, ఎరువుల అమ్మకాల సంబంధించి సరైన రిజిస్టర్లు, రికార్డులు నిర్వహించలేదని రూ.17,243 విత్తనాలు, రూ.863,700 విలువగల ఎరువులు అమ్మకాల నిలుపుదల చేసినారు. విత్తనాలు, ఎరువుల డీలర్లు అందరూ కూడా రైతులకు పూర్తి వివరాలతో కొనుగోలు చేసిన రైతులకు రసీదులు ఇవ్వాలని తెలియజేశారు. అధిక ధరలకు అమ్మితే లైసెన్సు రద్దుకు సిఫార్సు చేయబడునని హెచ్చరించారు. ఈ తనిఖీలు పంటకాలం పూర్తయ్యేంత వరకు కూడా కొనసాగుతాయని తెలియజేశారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే ఆర్థర్



జూపాడుబంగ్లా, జూన్ 23, (మనం న్యూస్) : జూపాడు బంగ్లా మండల పరిధిలోని, మండ్లెమ్ గ్రామ సచివాలయం నందు గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించిన మన నందికొట్కూరు, శాసనసభ్యులు తొగురు ఆర్థర్. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుట్టల కపమ్మ, గ్రామ వైసిపీ నాయకులు గుండ్రెడ్డి భాస్కర్ రెడ్డి, రామి రెడ్డి, సురేంద్ర రెడ్డి, మండల వైసిపీ నాయకులు జంగాల పెద్దన్న, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సంటిగారి దిలీప్ రాజు జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు సగినేల వెంకటరమణ నందికొట్కూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు ఉసేనయ్య తూడిచర్ల గ్రామ సర్పంచ్ శ్బాల మద్దిలేటి, తంగడంచ ఉపసర్పంచ్ ఈదుల కరుణాకర్ రెడ్డి పారుమంచాల దేవ సహాయం, పోతులపాడు శివానందరెడ్డి, తర్తూరు హనుమంత రెడ్డి, మండల తహసిల్దార్ బి పుల్లయ్య యాదవ్, ఇన్చార్జి మండల అభివద్ధి అధికారి సుబ్రహ్మణ్య శర్మ, ఇతర వైసిపీ నాయకులు కార్యకర్తలు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొనడం జరిగింది.

## టీజీ భరత్ సమక్షంలో టిడిపిలో చేరికలు

కర్నూలు సిటీ, జూన్ 23, మనం న్యూస్ : కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి టిజి భరత్ సమక్షంలో 48వ వార్డు పరిధిలోని అమీర్ హైదర్ ఖాన్ నగర్ వాసులు తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి నేతలు జహంగీర్ బాషా, ఇబ్రహీం, మెహబూబ్ ఆధ్వర్యంలో అన్వర్, ఖాజా, ఆచారి, తదితరులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టిజి భరత్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ పార్టీ విజయానికి కష్టపడి పనిచేయాలని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. కర్నూల్‌లో తాను ఎమ్మెల్యే అయిన వెంటనే ఊహించని విధంగా అభివద్ధి కార్యక్రమాలు చేస్తానని చెప్పారు. అమీర్ హైదర్ ఖాన్ నగర్లో ఉన్న సమస్యలని పరిష్కరిస్తానని వారికి టిజి భరత్ హామీ ఇచ్చారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేసేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి

- దిశ సమావేశంలో చైర్మన్ డాక్టర్ సంజీవ్ కుమార్

కర్నూలు సిటీ, జూన్ 23, మనం న్యూస్ : కేంద్ర ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేసేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అభివద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా) చైర్మన్, కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జిల్లా అభివద్ధి సమన్వయ, పర్యవేక్షణకమిటీ (దిశా) సమావేశాన్ని దిశా కమిటీ చైర్మన్ పార్లమెంట్ సభ్యులు డా.సంజీవ్ కుమార్ నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.జి.సజన, ఎమ్మెల్సీ డా. మధుసూదన్, పాణ్యం శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కోడుమూరు శాసన సభ్యులు డా.జె.సుధా కర్, దిశా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అభివద్ధి సమన్వయ, పర్యవేక్షణకమిటీ (దిశ) చైర్మన్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు డా.సంజీవ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 44 రకాల అభివద్ధి పథకాల అమలుపై సమీక్షించు కుని, వాటి పురోగతి గురించి తెలుసుకోవడానికే జిల్లా అభివద్ధి సమ న్వయ, పర్యవేక్షణ కమిటీ(దిశా) యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. 2016 సంవత్సరం నుండి ఇది దిశా గా పిలవబడుతోందని, అంతకు ముందు ఇది విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ గా ఉండేదని తెలి పారు. దిశా కమిటీ సమావేశాలు త్రైమాసిక ప్రాతిపదికన ఎంపీ అధ్య క్షతన జరుగుతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో ఏవైనా లోపాలున్నా, నిధుల దుర్వినియోగం అయినా తెలియజేయాలని సభ్యులకు సూచించారు అనంతరం సమీక్షలో భాగంగా ఎంపీ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో చెక్ డ్యాంలు ఎన్ని ఉన్నాయి, వాటిలో ఎన్ని మరమ్మతులు చేయాలి, ఎంత బడ్జెట్ కావాలి అన్న వివరాలను ఇవ్వాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు.. ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దష్టికి తీసుకోని వెళ్లి పరిష్కరించేలా చర్యలు చేపడతా మన్నారు. రాజస్థాన్ లాంటి ఎడారి ప్రాంతంలో సైతం పంటలు పండిస్తున్నారని కానీ కర్నూలు జిల్లాలో మాత్రం ప్రతి సంవత్సరానికి 2 లక్షల వలసలు చూస్తున్నామని, ఇక్కడ భూగర్భ జలాలను పెంచే చర్యలు తీసుకుంటే వలసలు నివారించవచ్చని ఏ విధంగా భూగర్భ జలాలను పెంచొచ్చు అనే అంశంపై అధ్యయనం చేయాలని, భూగర్భ జల శాఖ, డ్వామా అధికారులను అదేశించారు. కోడుమూరు నియోజకవర్గానికి సంబంధించి పులుకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, కోడుమూరు పట్టణానికి గాజులదిన్నె ప్రాజెక్టు నుండి త్రాగునీరు ఇచ్చే ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రి దష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందని, పులుకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను ఫాలో అప్ చేసి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారిని ఆదేశించారు. కోడుమూరు పట్టణానికి గాజులదిన్నె ప్రాజెక్టు నుండి త్రాగునీరు ఇచ్చే ప్రాజెక్టు గురించి ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆరా తీయగా టెండర్ దశల్లో ఉన్నాయని ఎంపీకి వివరించారు. కోడుమూరు నుండి గూడూరు వరకు వెళ్లే రోడ్డు మార్గం బాలేదని గూడూరు ఎంపీపీ కర్నూల్ ఎంపీ దష్టికి తీసుకొని రాగా గూడూరు నుండి కోడుమూరు వయా చనుగొండ్ల వెళ్లే మార్గంలో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద భారత ప్రభుత్వం వారికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. భారత ప్రభుత్వం వారు వివిధ రాష్ట్రాలకు కేటాయించిన ప్రాజెక్టులలో అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించారని పేర్కొన్నారు. కర్నూల్ నుండి బళ్లారి కి వెళ్లే రహదారి నిర్మాణం కూడా కేంద్ర ప్రభుత్వం దష్టి లో ఉందన్నారు కర్నూలు నగరంలో ఉన్న రైల్వే స్టేషన్ కు తూర్పు ద్వారం వద్దనే ఎంట్రన్స్ కాకుండా పడమర వైపు కూడా ఎంట్రన్స్ ఏర్పాటు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం దష్టికి తీసుకుని వెళ్ళమని, అయితే అక్కడ ఉన్న ప్రభుత్వ భూమిలో 75 కుటుంబాలు నివాసం ఉన్నాయని, వారికి ప్రత్యామ్నాయంగా జగనన్న కాలనీలలో లేదంటే టిడ్కో గహాలలో ఇళ్లను కేటాయించాలని అలా చేసినట్లయితే కర్నూలు నగరానికి మరొక రైల్వే గేట్ వస్తుందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దష్టికి తీసుకొని వచ్చారు. జిల్లా కలెక్టర్ డా.జి.సజన మాట్లాడుతూ పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రస్తావించిన సల్కాపురం, గోకులపాడు, మార్కాపురం గ్రామాల రైతులకు సంబంధించిన పాస్ బుక్ లలో నమోదైన మాగాణి తొలగించే అంశంలో స్పందిస్తూ, ఈ అంశంపై ఉన్నతాధికారులతో మాట్లాడుతామని తెలిపారు. పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద ఫీల్డ్ అసిస్టెంట్లు సక్రమంగా పని చేస్తున్నారా లేదా ఆకస్మిక తనిఖీలు చేయాలని డ్వామా పిడి కి సూచించారు సల్కాపురం, గోకులపాడు, మార్కాపురం గ్రామాలకు హంద్రీ నీవా, ఎల్ఎల్ సి నుండి సాగు నీరు ఇవ్వడం లేదు. వారి పట్టాదార్ పాస్ పుస్తకం లో మాగాణి భూమి అని నమోదు చేసినందున వారు ప్రభుత్వం నుండి ఏ ఒక్క పథకం కి అర్హులు కాకుండా ఉన్నారని వారిని మాగాణి భూమి నుండి మెట్ట భూమిగా మార్చి అక్కడున్న రైతులకు న్యాయం చేయాల్సిందిగా కలెక్టర్ ని కోరారు. చిన్నటేకూరు దగర పూర్తి చేయని సర్వీస్ రోడ్ పూర్తి చేయమని ఎన్నిసార్లు చెప్పినప్పటికీ కూడా అలాగే పెండింగ్ లో పెట్టారని, హైవే కి ఇరుప్రక్కల డ్రైనేజ్ కాలువలు నిర్మించారని, వీటి లెవెలింగ్ సరిగా లేనందున నీరు ప్రవహించక ఎక్కడి నీరు అక్కడనే నిలుస్తుందని, వాటిని తక్షణమే సరి చేయించాలని, సర్వీస్ రోడ్లు రిపేర్ లు చేయడం లేదని నేషనల్ హైవే అధికారులపై అసంతప్తి వ్యక్తం చేశారు. కోడుమూరు శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేవలం రోడ్ల మరమ్మతుల కొరకే 150 కోట్లు నిధులు ఖర్చు పెట్టామని పేర్కొన్నారు. కెసి కెనాల్‌కు రంధ్రాలు పెట్టి కొంతమంది నీటిని పొలాలకు తరలిస్తున్నారని ఆ విధంగా జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దష్టికి తీసుకుని వచ్చారు. కోడుమూరు శాసనసభ్యులు డా. సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల మరమ్మతుల కొరకే 150 కోట్లు నిధులు ఖర్చు పెట్టామని పేర్కొన్నారు. తన నియోజక వర్గంలో 3,4 రోడ్లు తప్ప మిగిలినవి అన్నీ బాగున్నాయని, 3,4 రోడ్ల నిర్మాణానికి కూడా తగిన చర్యలు తీసుకుంటున్నామని సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు కెసి కెనాల్‌కు రంధ్రాలు పెట్టి కొంతమంది నీటిని పొలాలకు తరలిస్తున్నారని, ఆ విధంగా జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దష్టికి తీసుకుని వచ్చారు. తదనంతరం దిశ కమిటీ సభ్యులు సమస్యలను జిల్లా అభివద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ చైర్మన్ దష్టికి తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి అమ ర్నాథ్ రెడ్డి, జడ్పి సిఈఓ నాసర రెడ్డి, దిశా కమిటీ సభ్యులు ఇల్లూరి నరసింహ, రమేష్, రమేష్ గుప్తా, కష్ణారెడ్డి, రాజు, సుంకన్న, వాణి పుష్ప లత, స్వరూప రాణి, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## జిల్లాలో పునఃప్రారంభం కానీ గిరిజన ఆశ్రమ, గిరిజన గురుకుల పాఠశాలలు

- ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప

కర్నూలు టౌన్, జూన్ 23, మనం న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు సంక్షేమ వసతి గహాలు 12వ తేదీన పునః ప్రారంభమయ్యాయి. అయితే జిల్లాలోని ఆరు గిరిజన ఆశ్రమ, గురుకులాలు నేటికీ ప్రారంభానికి నోచుకోకపోవడం శోచనీయం. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్(టీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప మాట్లాడుతూ జిల్లాలో ఈ మూడు ఆశ్రమ,మూడు గురుకుల పాఠశాలలో దాదాపు 1500 మంది విద్యార్థినీ విద్యార్థులు వసతి పొందుతూ విద్యను అభ్యసిస్తున్నారు. కారణాలేవైనా నేటికీ ఈ ఆశ్రమ, గురుకులాలు పునః ప్రారంభం కాకపోవడం పట్ల ఇటు విద్యార్థులు, అటు తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు ఆయా ఆశ్రమ,గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు హాస్టళ్లకు రావడం,పాఠశాల గేట్లకు వేసిన తాళాలు చూసి వెళ్లిపోవడం జరుగుతుంది. ఇప్పటికైనా గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి ఆయా ఆశ్రమ,గురుకులాలను పున :ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీ ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామరాజు, జిల్లా కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభించిన టీజీ భరత్



కర్నూలు సిటీ, జూన్ 23, మనం న్యూస్: కర్నూలు నగరం లోని 52 వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగు దేశం పార్టీ వార్డు కార్యాలయాన్ని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి టిజి భరత్ ప్రారంభించారు. వార్డు నేతలు మోతిలాల్, సర్దార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న ఈ కార్యాలయాన్ని ప్రారంభించి నేతలతో మాట్లాడారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో టిజి భరత్ మాట్లాడుతూ స్థానికంగా ఒక పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసి ప్రజలకు భరోసా నివ్వడం శుభ పరిణామం అన్నారు. ఇందుకు ముందుకు వచ్చిన నేతలను అభినందిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని విషయం తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఇక ప్రజలందరికీ తనమీద ప్రేమ ఉంటే సరిపోదని, ముందు ఓటు ఉందో లేదో చెక్ చేసుకోవాలన్నారు. లేకపోతే తక్షణమే వెళ్లి ఓటు రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. సరైన నాయ కుడు లేకపోతే 5 ఏళ్ళు భరించాల్సి వస్తుందన్నారు. ఒక్క ఓటు కూడా ఎంతో కీలకమని, సరైన నాయకుడు ఉంటే ఐదేళ్లపాటు సంతోషంగా ఉండి నగరం అభివద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించాలని.. ప్రజాసేవ కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానని.. తనకు వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాల న్నారు. ఎన్నికల సమయంలో కులం, మతం చూడకుండా మంచి నాయకుడు ఎవరో ఆలోచించి ఓటు వేయాలన్నారు. తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే తన తండ్రి కంటే ఎక్కువ అభివద్ధి చేస్తానన్నారు. తాను చేసే అభివద్ధిని చూసి 2029 ఎన్నికల్లో కూడా మళ్లీ తనని గెలిపిస్తారని చెప్పారు. ఇక స్థానికులు స్థానికంగా షాది ఖానా కావాలని టిజి భరత్ ను అడగ్గా భరత్ మాట్లాడుతూ తన తండ్రి హయాంలో కమ్యూనిటీ హాల్స్ ఎన్నో నిర్మించారని ఆ తర్వాత వాట న్నింటినీ ఇతర ఉపయో గాలకు వాడుకుంటున్నారని చెప్పారు. సరైన నాయకుడు లేకపో తే ఇలాంటి పరిస్థితులే ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బొల్లెద్దుల రామకష్ణ, వేణు, బషీర్, చాంద్, శాంతప్ప, తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహ స్మారక ఫుట్ బాల్ టోర్నీ విజేత ఆర్.ఎస్. రంగాపురం



కర్నూలు సిటీ, జూన్ 23, మనం న్యూస్ : మూడు రోజుల పాటు జరిగిన నర్సింహ స్మారక ఫుట్ బాల్ టోర్నీ విజేతాగా ఆర్.ఎస్.రంగాపురం ట్రోఫీ సాధించింది. శుక్రవారం జరిగిన ముగింపు కార్యక్రమానికి డి.ఎస్.పి యుగంధర్ బాబు, కర్నూలు జిల్లా క్రీడాపాధికార సంస్థ ముఖ్య కార్యనిర్వహకుడు పివి రమణ, సీఐ నగేష్, నర్సింహులు తల్లిదండ్రులు వారి కుటుంబ సభ్యులు తాండ్రపాడు హెచ్.ఎం వేణుగోపాల్ ఫిజికల్ డైరెక్టర్ పాల్ విజయ్ కుమార్, సీనియర్ క్రీడాకారులు జగదీష్, బ్రహ్మ కుమార్, ఏపీఎస్పీ కానిస్టేబుల్ మల్లికార్జున, స్టేడియం ఫుట్బాల్ క్లబ్ ఫుట్బాల్ కోచ్ బ్రహ్మకుమార్, అథ్లెట్, కానిస్టేబుల్ వాసు దేవరావు, ఐరాజ్, ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ వై శ్రీనివాసులు, నంద్యాల చీఫ్ కోచ్ ఎం. ఎన్. వి .రాజు పాల్గొన్నారు. ఫైనల్ పోటీలో రారీగా తలపడిన ఆర్ఎస్ పెండకల్ జట్టు తుంగభద్ర జిల్లా పరిషత్ హై స్కూల్ .. జట్టు పై 3-0 గెలుపొందింది. ట్రోఫీ సాధించింది. ముఖ్య తిధి ఎస్సీ ఎస్టీ డిఎస్పి యుగంధర్ బాబు, పి.వి .రమణ, నరసింహ తల్లిదండ్రులు విజేతలకు బహుమతులు అందించారు.



ఆసియా గేమ్స్ ట్రయల్స్..

# ఆ ఆరుగురు రెజ్లర్లు ఒక్క బౌట్ ఆడితే చాలు

భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని ఉద్యమించిన రెజ్లర్లకు ఊరట లభించింది. ఆసియా గేమ్స్ ట్రయల్స్ నుంచి వినేశ్ ఫోగట్, భజ్రంగ్ పూనియా, సాక్షి మాలిక్, సంగీత ఫోగట్, సత్యవర్త్ కడియన్, జితేందర్ కిన్హాలకు ఒలింపిక్ సంఘం అడ్ హక్ కమిటీ మినహాయింపు ఇచ్చింది. ఆగస్టులో నిర్వహించనున్న ఒకే ఒక బౌట్లో పోటీ పడేందుకు వీళ్లకు అనుమతించింది. దాంతో, ఆయా విభాగాల్లోని ట్రయల్స్ విజేతలతో ఈ ఆరుగురు పోటీ పడనున్నారు. ఈ విషయాన్ని రెజ్లర్లకు ఏఓఏ తెలియజేసింది.

'వినేశ్ ఫోగట్, భజ్రంగ్ పూనియా, సాక్షి మాలిక్, సంగీత ఫోగట్, సత్యవర్త్ కడియన్, జితేందర్ కిన్హాలకు వారి వారి విభాగాల్లో ట్రయల్స్‌ను ఆగస్టు 5 నుంచి 15 వరకు జరగనున్నాయి. ఆసియా గేమ్స్ ట్రయల్స్ విజేతలతో వీళ్లు పోటీ పడాల్సి ఉంటుంది. ఇంతకు ముందు వరల్ చాంపియన్షిప్స్, ఒలింపిక్ క్వాలిఫికేషన్ కోసం ట్రయల్స్ జరిగినా కూడా మళ్లీ నిర్వహిస్తాం' అని రెజ్లర్లకు పంపిన లెటర్లో అడ్ హక్ కమిటీ అధ్యక్షుడు భూపేందర్ సింగ్ బజ్వా తెలిపాడు.

## ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతో..

ఈ నెల ప్రారంభంలో వినేశ్ ఫోగట్, భజ్రంగ్ పూనియా బృందం క్రీడా శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ను కలిశారు. ఆందోళన కారణంగా తమకు ప్రాక్టీస్ చేసేందుకు సమయం లేదని, ఆగస్టులో నిర్వహించే ఆసియా గేమ్స్ ట్రయల్స్లో ఆడేందుకు తమను అనుమతించాలని కోరారు. దాంతో, రెజ్లర్ల పేర్ల నమోదు తేదీని జూలై 15 నుంచి ఆగస్టు 15 వరకు పొడిగించాలని ఆసియా ఒలింపిక్ కౌన్సిల్ను మంత్రి అభ్యర్థించారు. ఈ ఆరుగురు రెజ్లర్లలో భజ్రంగ్, వినేశ్ మాత్రమే ఆసియా గేమ్స్లో పతకాలు సాధించారు. ప్రస్తుతం వీళ్లు డిఫెండింగ్ చాంపియన్లుగా బరిలోకి దిగనున్నారు. మైనర్ అమ్మాయిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ బ్రిజ్ భూషణ్ చర్యలు తీసుకోవాలని రెజ్లర్లు ఆందోళనకు దిగారు. ఎట్టకేలకు పోలీసులు అతడిపై ఎఫ్ ఐఆర్ నమోదు చేయడంతో తమ పోరాటానికి కాసేపు విరామం ఇచ్చారు. సాక్షి మాలిక్, భజ్రంగ్ తమ రైల్వే ఉద్యోగ విధుల్లో చేరారు.



# లార్డ్స్ టెస్టులో ఇంగ్లండ్ కొత్త అస్త్రం ఇతడే..?

యాషెస్ సిరీస్లో బాజ్‌బాల్ ఆటతో ఆస్ట్రేలియాను బోల్తా కొట్టించాలనుకున్న ఇంగ్లండ్ బొక్కా బోర్లాపడింది. తొలి టెస్టులో అనూహ్యంగా ఓటమి పాలైంది. ఆ పరాభవానికి ప్రతీకారం తీర్చుకునేందుకు బెన్ స్టోక్స్ సేన సిద్ధమవుతోంది. లార్డ్స్ వేదికగా జూన్ 28న మొదలయ్యే రెండో టెస్టులో విజయమే లక్ష్యంగా బరిలోకి దిగనుంది. అందుకని ఆతిథ్య జట్టు ఆసీస్‌పై కొత్త అస్త్రాన్ని ప్రయోగించనుంది.

## కమిన్స్ అసమాన పోరాటం

యాషెస్ సిరీస్ కోసమని మోయిన్ అలీ టెస్టుల్లోకి రీ-ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. తొలి టెస్టులో ఈ ఆల్రౌండర్ కుడి చేతికి గాయమైంది. దాంతో, అతను బౌలింగ్ చేసేందుకు ఇబ్బంది పడ్డాడు. ఒకవేళ రెండో టెస్టు ప్రారంభానికల్లా అతను కోలుకోకుంటే అతడి ప్లేస్లో రెహన్ను ఆడించే అవకాశం ఉంది. ఎడ్జాబాస్టన్లో జరిగిన తొలి టెస్టులో ఆసీస్ సంచలన విజయం సాధించింది. కెప్టెన్ ప్యాట్ కమిన్స్(44 నాటౌట్), నాథన్ లియాన్(16 నాటౌట్) అసమాన పోరాటం చేశారు. వీళ్లు 9వ వికెట్కు 55 రన్స్ జోడించారు. దాంతో, ఐదు టెస్టుల సిరీస్లో ఆసీస్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది.

# వరల్డ్ కప్‌లో సూర్యను లోయర్ ఆర్డర్‌లో ఆడించాలి.. ఎందుకంటే..? : మంజ్రేకర్

భారత స్టార్ ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ అనగానే విధ్వంసక ఇన్నింగ్స్లే గుర్తుకొస్తాయి. పొట్టి క్రికెట్‌లో ప్రకంపనలు సృష్టించిన అతను 16వ సీజన్ ఐపీఎల్లోనూ ఇరగదీశాడు. స్కూప్ షాట్లతో అలవోకగా సిక్సర్లు బాదే సూర్య వన్డే వరల్ కప్‌లో కీలకం కానున్నాడు. అయితే.. అతడిని ఏ స్థానంలో ఆడిస్తారు? అనేది తెలియదు. అయితే.. సూర్యను లోయర్ ఆర్డర్లో ఆడించాలని కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ అభిప్రాయపడ్డాడు.

'సూర్యలాంటి విధ్వంసక ఆటగాడు లోయర్ ఆర్డర్లో ఆడాలి. కానీ, వన్డేల్లో సూర్య ఎందుకు పరుగులు సాధించడం లేదో నాకు అర్థం కావడం లేదు. అతడికి మరిన్ని అవకాశాలు ఇవ్వాలి. అప్పుడే అతను లయ అందుకుంటాడు' అని మంజ్రేకర్ తెలిపాడు. ఈ ఏడాది వన్డే వరల్ కప్కు భారత్ ఆతిథ్యం ఇస్తోంది. అక్టోబర్ 5న పోటీలు మొదలవ్వనున్నాయి.

## ఆసీస్‌పై హ్యాట్రిక్ డక్స్

టీ20 ఫార్మాట్ అంటే చాలు సూర్య రెచ్చిపోయి ఆడతాడు. బౌలర్ ఎవరైనా సరే బంతిని స్టాండ్స్లోకి పంపుతాడు. అలాంటిది అతను ఎందుకనో వన్డేల్లో మాత్రం బ్యాట్ ఝులిపించలేక పోతున్నాడు. స్వదేశంలో ఆస్ట్రేలియాపై వన్డే సిరీస్లో హ్యాట్రిక్ డక్స్‌తో చెత్త రికార్డు మూటగట్టుగున్నాడు. దాంతో, అతను ఫామ్ కోల్పోయాడని అనుకున్నారంతా. ఆస్ట్రేలియాపై హ్యాట్రిక్ డకౌట్ అయిన సూర్యకానీ, ఆ తర్వాత మొదలైన ఐపీఎల్ 16వ సీజన్లో సూర్య చితక్కొట్టాడు. ముంబై ఇండియన్స్ తరఫున టాప్ స్కోరర్గా నిలిచాడు. అంతేకాదు ఈ సీజన్లో అతను తొలి ఐపీఎల్ సెంచరీ నమోదు చేశాడు. సూపర్ ఫామ్లో ఉన్న అతడు ప్రపంచ టెస్టు చాంపియన్షిప్ ఫైనల్‌కు స్టాండ్ బై ప్లేయర్గా ఎంపికయ్యాడు. కానీ ఫైనల్లో ఆడే అవకాశం మాత్రం రాలేదు. త్వరలో జరగబోయే విండీస్ టూర్కు వెళ్లనుంది. రెండు టెస్టులు, 3 వన్డేలు, 5 టీ20లు ఆడనుంది. వన్డేలు, టీ20ల్లో దంచి కొట్టాలని ఈ విధ్వంసక ఆటగాడు ఉవ్విళ్లూరుతున్నాడు.



మనం సినిమా



# మీరు మద్యం తాగుతారా..?

## నెటిజన్ ప్రశ్నకు శ్రుతిహాసన్ సమాధానం ఏంటంటే

విలక్షణ నటుడు కమల్ హాసన్ కుమార్తెగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శ్రుతిహాసన్ తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో వరుస పరాజయాల కారణంగా ఐరన్ లెగ్ అనే ముద్ర పడినప్పటికీ అవేవీ పట్టించుకోకుండా సినిమాలు చేస్తూ ముందుకెళ్తోంది. ప్రస్తుతం ఈ అమ్మడు వరుస ప్రాజెక్టులతో బిజీగా గడుపుతోంది. ప్రస్తుతం శ్రుతి హాసన్ ప్రభాస్ సరసన 'సలార్'తో పాటు మరికొన్ని భారీ చిత్రాల్లో నటిస్తోంది. ఇక శ్రుతిహాసన్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ప్రొఫెషనల్, వ్యక్తిగత జీవితం గురించి ఎప్పటికప్పుడు ఫ్యాన్స్ కు అప్‌డేట్ ఇస్తూ ఉంటుంది. ఈ నేపథ్యంలో తాజాగా నటి సామాజిక మాధ్యమాల్లో నెటిజన్లతో సరదాగా ముచ్చటించింది. ఈ సందర్భంగా ఓ నెటిజన్ శ్రుతిహాసన్‌ను ఆసక్తికర ప్రశ్న వేశారు. 'మీరు మద్యం తాగుతారా..?' అంటూ ప్రశ్నించారు. నెటిజన్ ప్రశ్నకు శ్రుతి హాసన్ స్పందిస్తూ.. 'నేను మద్యం తాగను. డ్రగ్స్ కూడా తీసుకోను. నాకు ఎలాంటి చెడు అలవాట్లు లేవు. జీవితాన్ని హుందాగా గడపటం అంటేనే నాకు ఇష్టం' అంటూ సమాధానమిచ్చింది.

# భోళా శంకర్ టీజర్ లాంచ్ ఈవెంట్ అక్కడే

మెగాస్టార్ చిరంజీవి హీరోగా తమన్నా హీరోయిన్ గా దర్శకుడు మెహర్ రమేష్ తెరకెక్కిస్తున్న మాస్ ఎంటర్టైనర్ చిత్రం భోళా శంకర్ కోసం తెలిసిందే. మరి డీసెంట్ అంచనాలు ఉన్న ఈ చిత్రం నుంచి మేకర్స్ సాలిడ్ టీజర్ కట్ ని అయితే ఈ జూన్ 24న రిలీజ్ చేస్తున్నట్టుగా అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ చిత్రం టీజర్ ని అయితే మేకర్స్ ఇప్పుడు లాంచ్ ఈవెంట్ అప్డేట్ ఇచ్చారు.ఈ టీజర్ అయితే హైదరాబాద్ లో సంధ్య 70 ఎం ఎం లో సాయంత్రం 4 గంటలకి లాంచ్ చేస్తున్నట్టుగా మేకర్స్ ఇపుడు సాలిడ్ అప్డేట్ ఇచ్చారు. మరి రీసెంట్ టైం లో ఉస్తాద్ భగత్ సింగ్, గుంటూరు కారం లాంటి సినిమాల టీజర్ లు కూడా క్రాస్ రోడ్స్ లోనే రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. మరి ఈ భోళా శంకర్ టీజర్ కి మానియా ఎలా ఉంటుందో చూడాలి. ఇక ఈ చిత్రానికి మహతి సాగర్ సంగీతం అందిస్తుండగా ఏకే ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహించారు.




# ఆకట్టుకుంటున్న కింగ్ ఆఫ్ కోతా మోషన్ పోస్టర్

వేఫేరర్ ఫిలమ్స్ మరియు జీ స్టూడియోస్ కింగ్ ఆఫ్ కోతా మరో మాస్ ఎంటర్టైనర్ అవుతుందని హామీ ఇచ్చారు. తాజాగా మేకర్స్ ఎడ్జీ క్యారెక్టర్ ఇంట్రడక్షన్ వీడియోని రిలీజ్ చేశారు. ఇది అభిమానుల్లో ఉత్కంఠను రేకెత్తించింది. స్కెచ్ ఫార్మాట్ ద్వారా ఈ మోషన్ పోస్టర్లో పాత్రలను పరిచయం చేశారు. దుల్కర్ సల్మాన్ కింగ్ పాత్రలో రిఫ్రెష్గా ఇంటెన్స్‌గా ఉన్నాడు. జూన్ 28న టీజర్ వస్తుందని మేకర్స్ వెల్లడించారు.డ్యాన్సింగ్ రోజ్, ప్రసన్న, ఐశ్వర్యలక్ష్మి, నైలా ఉష, చెంబన్ వినోద్, గోకుల్ సురేష్, షమ్మి తిలకన్, శాంతి కృష్ణ, వడ చెన్నై శరణ్, అనిఖా సురేంద్రన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం ఓనం 2023 విడుదలకు షెడ్యూల్ చేయబడింది. కింగ్ ఆఫ్ కోతా చిత్రం తో అభిలాష్ జోషి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. షాన్ రెహమాన్, జేక్స్ బిజోయ్ లు ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.